సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 27 ఫిబ్రవరి 2024 : పేజీలు 13

## ప్రజల అర్జీలకు వెంటనే పరిష్కారం చూపాలి

**-జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**




**అన్నమయ్య మేజర్ న్యూస్:** ప్రత్యేక శ్రద్ధతో ప్రజల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణలు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తిచెందేలా అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్-ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.

# టిడిపి, జనసేన భారీ బైక్ ర్యాలీ

**ఎన్నికల సమర శంఖారావానికి ఉమ్మడి నాయకుల శ్రీకారం...**



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి గెలుపు కోసం సోమవారం ములకలచెరువులో బహిరంగ సభలో టిడిపిఅభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్‌లు ఎన్నికల సమర శంఖారావానికి అశేషజన వాహిని హర్షద్వానాల మధ్య శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ మా అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్నికల రణ రంగానికి శ్రీకారం చుట్టామని తంబళ్లపల్లెలో అరాచక, దౌర్జన్యా, దోపిడిచేస్తున్న వైకాపా నాయకులకు శృంగాభంగం తప్పదని హెచ్చరించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ఆరు మండలాలలో ప్రతి గడపనుతట్టి మేనిఫెస్టోలోని అభివృద్ధి పథకాలను వివరించి వైకాపా ప్రజావ్యతిరేక పాలనను ఎండగడతామని తెలిపారు. తంబళ్లపల్లెలో గత ఐదేళ్లలో వైకాపా నాయకులు ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, పేదల భూములు ఆక్రమణలు, అక్రమ కేసులు చేసి సహజ వనరులను నిలువు దోపిడీ చేశారని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే తిన్నదంతా కక్కిస్తామన్నారు. దోపిడి సొమ్ము, పేదల భూములను వారికే పంపిణీ చేస్తామన్నారు. తంబళ్లపల్లె రైతాంగం సమస్యలు, నిరుద్యోగ నిర్మూలన, ఉచిత విద్య, వైద్యంతోపాటు ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ కార్పొరేషన్లు పునరుద్ధరించి వారిసంక్షేమానికి కృషిచేస్తామన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని సమస్యలను మన ప్రభుత్వం వచ్చిన వెంటనే చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ప్రతి సమస్యను పరిష్కరించి అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తామన్నారు. తంబళ్లపల్లెలో వైకాపా పాలనలో అక్రమ మద్యం, గంజాయితో యువతను నిర్వీర్యం చేశారని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని నిషేధించి యువతకు విద్య, ఉద్యోగంతో అందలమెక్కిస్తామన్నారు. జనసేన ఇంచార్జ్ సాయినాథ్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం గత ఐదేళ్లలో వైకాపా పాలనలో

మిగతా 2లో

**అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా**

# యువత అడుగులు వేయాలి

**-ఎస్సీ కాలనీకి అంబేద్కర్ కాలనీగా నామకరణం**



**పులివెందుల మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత అడుగులు వేసి అంబేద్కర్ కలలగున్న రాజ్యాంగాన్ని నిర్మించుకునేందుకు యువత అడుగులు వేయాలని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పులివెందుల పట్టణంలోని నగరగుట్ట క్రిస్టియన్ లైన్ నందు దళిత రేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని కడప ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి తొండూరు మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వైయస్ మదనమోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం ఎంతో పోరాడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అందువల్ల ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు సందర్భంగా కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా క్రిస్టియన్ లైన్‌లో ఉన్న ఎస్సీ కాలనీకి అంబేద్కర్ కాలనీ గా వైయస్ ఎంపీ అవినాష్ రెడ్డి నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ మున్సిపల్ చైర్మన్ వరస ప్రసాద్ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు విగ్రహ కమిటీ మల్లెం అశోక్ బాబు పి రాజేష్ నామాల రాజు తుమ్మలూరు గంగయ్య నీచే రవి ఈసీ మాణిక్యరావు బూతుపాటి విజయ్ కుమార్, మల్లెం శ్యామ్, సురేష్, మేరీ పాల్గొన్నారు.

# ఆర్తనాధాలతో అట్టుడికిన జిల్లా ఆసుపత్రి

**-మృతుల కుటుంబాలను ఓదార్చిన నేతలు...**




వివరాలు 2లో



# రాయచోటి వైసిపి టికెట్ శ్రీకాంత్ రెడ్డికే ఖరారా?

**-రేపు మాపో అధిష్టానం ప్రకటించే సూచన!**
**-వైసీపీ జాబితాలో రాయచోటి సిట్టింగ్ ఎమ్మెల్యే పేరు ఎప్పుడో ఖరారు చేసారంటున్న ఎమ్మెల్యే అనుచర వర్గాలు**
**-ఎమ్మెల్యే కి తోడుగా అండగా మైనారిటీలు**



**అన్నమయ్య మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్టు గడికోట శ్రీకాంత్ రెడ్డి (సిట్టింగ్ ఎమ్మెల్యే)కు ఎప్పుడో ఖరారు అయిందని అయితే వైసిపి విడుదలైన జాబితాలో ఆయనపేరు చివరిలో ప్రకటించేందుకు అధిష్టానం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అనుచరులు కొందరు అంటున్నారు. గత నాలుగు సార్లుగా రాయచోటి నియోజకవర్గం ప్రజలు ముఖ్యంగా ముస్లిం మైనారిటీలు సిట్టింగ్ ఎమ్మెల్యేకి తోడుగా ఉంటూ రాయచోటి అభివృద్ధి బాటలో ఆయనకు ముందడుగు వేస్తూ నడవడం దీంతో రాయచోటి అన్నమయ్య జిల్లా కూడా కావడం ఒక శ్రీకాంత్ రెడ్డి ఎమ్మెల్యేకే దక్కిందని రాయచోటి నియోజకవర్గం ప్రజలతోపాటు ముస్లిం మైనార్టీలు చెప్పుకుంటున్నారు. శ్రీకాంత్ రెడ్డి నిత్యం

మిగతా 2లో



## కోటి రూపాయల వ్యయం ఫలితం శూన్యం

**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లి మండలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుసంయుక్తంగా ప్రవేశపెట్టిన పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇస్తూ ఎస్‌డబ్ల్యూ పిసి కేంద్రాలను అన్ని పంచాయతీలలో ఏర్పాటు చేయడం జరిగింది పంచాయతీలలో దాదాపు భవనాల కోసం ఒక్కో పంచాయితీకి ఐదు నుండి ఎనిమిది లక్షలు ఖర్చు చేయడం మొత్తం మీద కోటి రూపాయలపైన మండలంలో ఖర్చుపెట్టడం జరిగింది అలాగే ప్రతి పంచాయతీలో ప్రతి ఇంటికి తడి చెత్తను పొడి చెత్తను సేకరించడానికి సంబంధిత పరికరాలను కూడా సప్లై చేయడం జరిగింది తరువాత గ్రీన్ అంబాసిడర్స్ ని గౌరవ వేతనం కింద కొంతమందిని నియమించడం కూడా జరిగిన మాట వాస్తవము చెత్తను సేకరించడానికి వాహనాలను కూడా ప్రభుత్వం సమకూర్చింది ఇంతవరకు బాగానే ఉన్నా పరిశుభ్రత పైన మండల అధికారుల నిర్లక్ష్యంవల్ల ఎక్కడకూడా చెత్తసేకరణ కేంద్రాలు (ఎస్డబ్ల్యూపీసీ)లు పనిచేయడం లేదు ప్రభుత్వము నుండి నిధులు రాకపోవడమా! అధికారులు పంచాయతీలు లో సరైన ఆదాయాలను సమకూర్చుకోలేక పోవడమా! అధికారుల లోపమా! అర్థం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు కోట్లు ఖర్చుపెట్టిన ఫలితం రాకపోవడంపై ప్రభుత్వాన్ని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు సంబంధిత అధికారిని వివరణ అడగగా ఎస్ డబ్ల్యు పి సి కేంద్రాలు పని చేయన మాట వాస్తవమేనని కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఇబ్బంది కలిగిందని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేయడం జరిగింది.

## 'న్యాయ నిర్మాణ సభ'కు తరలి వెళ్ళిన జిల్లా కాంగ్రెస్ శ్రేణులు



**రాయచోటి, మేజర్ న్యూస్:** నేడు సోమవారం 26న జిల్లాకేంద్రం అనంతపురం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగు 'న్యాయ నిర్మాణ సభ' కు ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రత్యేక అతిథి గా పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, సి డబ్ల్యూ సి గౌరవ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసిరెడ్డి, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగాగౌతమ్ హాజరవుతున్న సందర్భంగా అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్, రాజంపేట పార్లమెంటరీ కాంగ్రెస్ నాయకుడు గాజుల భాస్కర్, రాయచోటి కన్వీనర్ పూల భాస్కర్, మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, షేక్ అఫ్రీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, మదనపల్లి నియోజవర్గం నాయకుడు రెడ్డి సాహెబ్, గుండాల రామచంద్ర, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, స్టేట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ కే భాష, కోడూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు గోసాల దేవి, రాష్ట్ర నాయకులు శాంతయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చలమయ్య, తుమ్మళ్ళపల్లె చంద్రశేఖర్ రెడ్డి, కలిచర్ల ఇస్మాయిల్, యుగంధర్ రెడ్డి, పీలేరు సోమశేఖర్ రెడ్డి, పుంగనూరు కన్వీనర్ రామచంద్రయ్యలు కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతంచేయడానికి అన్నమయ్య జిల్లా నుంచి వాహనాలలో భారీసంఖ్యలో సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాల, పట్టణ, మండల కేంద్రాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు తమ బృందాలతో తరలి వెళ్లారు.

## అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాటే శిరోధార్యమని,మా పార్టీ అభ్యర్థుల విజయమే తమ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి,గుత్తికొండ త్యాగరాజు,అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ లు స్పష్టం చేశారు.సోమవారం తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి జయచంద్రా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శాలువ,పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా గుత్తికొండ త్యాగరాజు, సురేంద్ర యాదవ్‌లు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన–టిడిపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే మరియు ఎంపీ అభ్యర్థుల



విజయం కోసం అందరితో సమన్వయం చేసుకోని పనిచేయడం జరుగుతుందని చెప్పారు.రానున్న ఎన్నికల్లో తంబళ్లపల్లి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి విజయమే పరమావధిగా పనిచేస్తామన్నారు.ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గం అభ్యర్థిగా నియమితులైన జయచంద్రా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## అర్తనాథాలతో అట్టుడికిన జిల్లా ఆసుపత్రి

**మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఆర్తనాథాలతో అట్టుడికింది. మదనపల్లి బెంగళూరు రోడ్డు, బార్లపల్లి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడ్డ విషయం తెలిసిందే. ఘటనలో మృతి చెందిన మృతదేహాలకు పోలీసులు ఘటన స్థలములో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. జిల్లా ఆస్పత్రిలో సోమవారం ప్రమాదంలో మృతి చెందిన పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన విక్రమ్, తిలక్, శివ అలియాస్ శ్రీనాథ్ మృతదేహాలతో పాటు మండలంలోని చీకిల బైలు పంచాయతీ బార్లపల్లి సమీపంలో ఉన్న కొల్లవారి పల్లికి చెందిన చంద్రా చారి, సుబ్రహ్మణ్యం ఆచారి అనే ఐదుగురికి సంబంధిత అధికారులు పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాలను మృతుల కుటుంబీకులకు అప్పగించారు. అప్పటివరకు స్తబ్దతగా ఉన్న ఆసుపత్రి ఆవరణం ఒక్కసారిగా గొల్లుమంది. బంధువులు ఆసుపత్రికి పెద్దఎత్తున చేరుకుని ఉండడంతో ఒకరిని చూసి మరొకరు గుండెలు బాదుకుంటూ..



ఆర్తనాదాలు చేస్తూ కన్నీరు మున్నీరయ్యారు. వారిని ఓదార్చడం ఎవరితరం కాలేదు. పలువురు నేతలు జిల్లా ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబాలను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాలను దగ్గరుండి వారికి అప్పగించి దహన సంస్కారాల ఖర్చులు అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఘటన జరిగిన రాత్రి జిల్లా ఎస్పీ కృష్ణారావు, హరిప్రసాద్, డీఎస్పీ ప్రసాద్ రెడ్డి సిఐఎం శేఖర్ లతో పాటు జనసేన రాష్ట్ర కోక్ కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే లు, షాజహాన్ భాష, దొమ్మల పాటి రమేష్, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నిషార్ అహ్మద్ మృతుల బంధువులను ఓదార్చి వారికీ సహాయ సహకారాలు అందించిన వారిలో వున్నారు.

## రాయచోటి వైసిపి టికెట్ శ్రీకాంత్ రెడ్డికే ఖరారా?

**(మొదటి పేజీ తరువాయి)** రాయచోటి నియోజకవర్గం అభివృద్దే తమ లక్ష్యంగా పనిచేస్తున్నారని తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి రాయచోటి దిశాదశ ఇప్పటికి మారుస్తూనే ఉన్నారని దీంతో తామంతా శ్రీకాంత్ రెడ్డి వెంటే ఉంటూ మరోసారి కూడా ఆయనను ఎమ్మెల్యేని చేసుకుని అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలోనే ఒక మోడల్ జిల్లాగా చేసేందుకు కూడా నియోజకవర్గ ప్రజలు ఆయనకు తోడుగా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి ఒక మిత్రుడు కావడం కూడా జిల్లా ప్రజల అదృష్టమని భావించవచ్చు అన్నారు. ఏదిఏమైనా రాయచోటి కి టిడిపి అభ్యర్థుల టికెట్ ఖరారు కావడంతో ఇక త్వరలోనే వైసిపి టికెట్ను కూడా అభ్యర్థి పేరుతో సహా రేపు మాపో ప్రకటించేందుకు అధిష్టానం సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే అనుచర వర్గం చెప్పుకుంటున్నారు. అభ్యర్థి ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే కావడంతో పేరు ఎప్పుడు ప్రకటిస్తే ఏముందిలే అన్న విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పేరు ప్రకటించిన ఒకటే ప్రకటించకపోయినా ఒకటే అన్న విధంగా అభ్యర్థి తానే కావడంతో నిర్లక్ష్యం చేస్తున్నారని త్వరలోనే వచ్చే జాబితాలో గడికోట శ్రీకాంత్ రెడ్డి పేరును ప్రకటించే సూచనలు మెండుగా ఉన్నాయని రాయచోటి నియోజకవర్గం లోని ముస్లిం మైనారిటీలతో పాటు పలువురు చెప్పుకుంటున్నారు. ఈ మధ్య లోనే రాష్ట్ర ముఖ్య మంత్రిని ఎమ్మెల్యే మైనారిటీ నాయకులు కార్య కర్తలతో భేటీ అయి మైనారిటీ లను పరిచయం చేసినట్లు గుసగుసలు వినవస్తున్నాయి.

## టిడిపి, జనసేన భారీ బైక్ ర్యాలీ

**(మొదటి పేజీ తరువాయి)** అభివృద్ధిలో పదేళ్లు వెనక్కి వెళ్లిందని అభివృద్ధి చేయకపోగా స్వార్థ రాజకీయాలతో భూ దోపిడీలు, దౌర్జన్యాలు, అరాచకాలు పరమావధిగా అడ్డంగా దోచుకున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి జయచంద్ర రెడ్డిని గెలిపించుకుంటే తంబళ్లపల్లె ప్రశాంత వాతావరణంలో అభివృద్ధిలో అందరాని ఎత్తుకు ఎదుగుతుందని అదే వైకాపాను గెలిపిస్తే ప్రతి మనిషి దినదినగండంగా గడపక తప్పదని హెచ్చరించారు. టిడిపి, జనసేన నాయకుల భారీ స్కూటర్ ర్యాలీ : సోమవారం ఉదయం ములకలచెరువులో జరిగిన ఎన్నికల సమర శంఖారావం కార్యక్రమానికి ముందు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి వేలాదిగా తరలివచ్చిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జయ చంద్రారెడ్డి నాయకత్వాలు వర్ధిల్లాలి అన్నినాదాలతో ములకలచెరువు మారుమ్రోగింది. భారీ స్కూటర్ ర్యాలీ హైవే రోడ్డు తో పాటు పీటిఎం రహదారి, తంబళ్లపల్లె రహదారి, మదనపల్లి రహదారిలలో నిర్వహించడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా ఆరు మండలాల నుండి వేలాదిగా తరలివచ్చిన టిడిపి జనసేన శ్రేణులు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జయచంద్ర రెడ్డి ని కలుసుకొని సంఘీభావం వ్యక్తం చేసి తంబళ్లపల్లెలో నీ గెలుపు నల్లేరు మీద బండి నడకేనని నీకు తిరుగు లేదని నినాదాలతో హోరెత్తించారు.కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ, టిడిపి నాయకులుకే విరమణ, నియోజక వర్గంలోని జనసేన మండల కన్వీనర్లు జిల్లా జాంట్ సెక్రెటరీ షాకీర్ బాషా,పి.టీ.ఎం)మం అధ్యక్షులు శంకర్, కురబలకోట మం అధ్యక్షులు దామోదర్, తంబళ్లపల్లి మం ఉపాధ్యక్షులు మురళి, పెద్దమండెం మం ప్రకాష్ రెడ్డి, రెడ్డెప్ప, హస్రాఫ్ ధన ,ప్రధాన కార్యదర్శి దేవేంద్ర మరియు పవన్ రెడ్డి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పార్టీకి మంచి సేవలు అందించా...

### -ఎస్సీ వర్గానికి తగిన న్యాయం జరగలేదు

### - వైకాపాకు రాజీనామా చేసిన మాజీ జెడ్పిటిసి భాస్కర్

**రాజుపాళెంమేజర్ న్యూస్:** ఎన్నో ఏళ్లుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి కి విధేయుడుగా ఉంటూ పార్టీకి మంచి సేవలు అందించానని వైకాపాలో తగిన ప్రాధాన్యత లేకపోవడంతో తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానని మాజీ జెడ్పిటిసి సభ్యుడు రామనాథుల భాస్కర్ తెలిపారు. సోమవారం వెల్లాలలోని



ఆయన స్వగృహంలో ఆయన సతీమణి పగిడాల ఎంపిటిసి సభ్యురాలు ప్రభావతితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు ఈ సందర్భంగా విలేకరులతో భాస్కర్ మాట్లాడుతూ తాను పార్టీకి రాజీనామా చేయడం బాధగా ఉన్నప్పటికీ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎస్సీ వర్గాలకు సముచిత స్థానం ఇవ్వడం లేదన్నారు ఎక్కువ ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నామినేట్ పదవులు కూడా అందించలేదు అన్నారు. మండల స్థాయి పదవుల్లో ఎస్సీ రిజర్వేషన్లు అమల్లో ఉన్న వాటిలో కూడా సముచిత స్థానం దక్కలేదన్నారు. పార్టీకి సేవలు అందించిన వారికి గుర్తింపు లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడతో ముందుకు వెళ్తున్నారన్నారు. స్థానికంగా ఉన్న వైకాపా ప్రజాప్రతినిధులు అంటే ఆయనకు లెక్క లేదన్నారు. ఈయనకు పది ఏళ్లుగా పట్టం కట్టిందే కాకుండా ఆయన అన్న కుమారుని కూడా ఈ ఎన్నికల్లో కాకుండా మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయించాలని చెప్పడం సమంజసంగా లేదన్నారు.రెడ్డి సామాజిక వర్గంలో పెదకంటి,మొటాటి తదితర వర్గాలు ఉన్నాయన్నారు వారంతా స్థానిక ఎమ్మెల్యేను చీదరించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజలు కూడా నమ్మే పరిస్థితిలో లేరన్నారు తనలాంటి వారికి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకపోవడంతోనే మనస్థాపం చెంది పార్టీకి రాజీనామా చేసినట్లు వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలం సీ గొల్లపల్లి పంచాయతీ కొలింకాడపల్లి యూ పి స్కూల్ సమీపంలో సోమవారం సాయంత్రం పెద్దమండ్యం నుండి రాయచోటికి దోసకాయలు లోడ్ తీసుకొని వెళ్తున్న ఇచర్ వాహనాన్ని చిన్నమండ్యం నుండి కలిచెర్ల కు ద్విచక్ర వాహనం లో ముగ్గురూ వస్తుండగా ద్విచక్ర వాహనముకు ఇచర్ తగలడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న పర్వాన సంఘటన స్థలంలో మృతి చెందినది. మరో ఇద్దరు గాయపడ్డారు. గాయపడ్డ వారిని 108 వాహనంలో రాయఛోటి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు శవాన్ని పంచనామా కోసము మదనపల్లె ప్రభుత్వం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కేసును పెద్దమండ్యం పోలీసులు తెలిపారు.

## మైనారిటీల సంక్షేమానికి ఎంపీ కృషి అభినందనీయం



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** మైనారిటీల సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమని మరియు ఎంపీ పర్యటన విజయవంతానికి కృషిచేసిన మైనార్టీ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు మైనార్టీ నాయకులు నూరుల్లా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల్పుల సమీపాన ఏర్పాటు చేసినటువంటి మదరస అభివృద్ధి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అడుగులు పడగా నాటి నుండి నేటి వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు నోచుకుని నేడు ప్రారంభోత్సవాలు నిర్వహించుకోవడం మంచి శుభ పరిణామం అని మైనారిటీ సోదరుల సంక్షేమానికి వైయస్ కుటుంబీకులు చూపిస్తున్న చొరవ మరువలేనిదని అందుకుగాను మైనారిటీ ల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని , పులివెందుల పట్టణ పరిధిలో కూడా పలు మసీదుల నిర్మాణానికి చర్యలు చేపట్టి వాటిని పూర్తి చేయడం జరిగిందని మైనారిటీల అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి చేస్తున్న చర్యల పట్ల మైనార్టీ నాయకులు ప్రజలు వైకాపా ప్రభుత్వానికి మరింత చేరువవుతారని, రానున్న సార్వత్రిక ఎన్నికలకు వైకాపా ప్రభుత్వ విజయానికి సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## దేశానికే ఆదర్శం జగనన్న పాలన : ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలంలో ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన "వాలంటీర్లకు వందనం" కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన రాజంపేట నియోజకవర్గ శాసన సభ్యులు మేడా వేంకట మల్లికార్జున రెడ్డి ఉత్తమ సేవ కనపరచిన వాలంటీర్లను శాలువా కప్పి, ప్రశంసాపత్రం, మెడల్స్ తో సత్కరిస్తూ, అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల వద్దకు పాలన అందించడం కోసం గ్రామ సచివాలయ వ్యవస్థ నెలకొల్పి, సచివాలయాలకు, ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చి వాలంటీర్లను వారధులుగా చేసి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశాన్ని ఎంతో మంది యువతకు కల్పించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే ని వాలంటీర్లు తాము పడుతున్న కష్టాన్ని గుర్తించి వారికి ఎమ్మెల్యే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆనాడు వారికి బట్టలు బహుమతిగా ఇవ్వడం జరిగింది అందుకుగాను వాలంటీర్లు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారుఅనంతరం



ఎంపీడీవో ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్ఓఆర్ మంచినీటి ప్లాంట్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామస్వామి రెడ్డి. రాష్ట్ర పర్యాటకశాఖ డైరెక్టర్ అజంతరాణి, జడ్పిటిసి ఇస్మాయిల్. ఎంపీపీ రాజమ్మ. వైస్ ఎంపీపీ రెడ్డమ్మ. సర్పంచులు, ఆకుల శ్రీనివాసులు. సరోజ. షరీఫ్. ఎంపీటీసీలు, కోఆప్షన్ కలీం., వైసీపీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి





**అన్నమయ్య క్రైం మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా లోని రాయచోటి కడప రహదారి లో ఐరిస్ గ్రాండ్ హెూటల్ సమీపంలో నిలబడి ఉన్న లారీని వెనుక వైపు నుంచి స్కూటర్ ఢీకొని ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి రామాపురం మండలం సరస్వతి పల్లెకు చెందిన కృష్ణ బాబు వరుసకు చిన్నమ్మ అయిన గంగాభవాని కూతురు వినితాలు కలిసి రాయచోటికి స్కూటరు పై వస్తుండగా ఐరిస్ గ్రాండ్ హెూటల్ సమీపంలో లారీని ఢీకొట్టి కృష్ణబాబు అక్కడికక్కడే మృతిచెందారు. చిన్నమ్మ అయిన గంగాభవాని కూతురు వినితాలను రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై రామాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యపాన నిషేధంచేసి ఓట్లు అదుగుతానన్న హామీపై మాటతప్పి సీఎం జగన్

### -టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

**రాజంపేట టౌన్ మేజర్ న్యూస్ :** నాసిరకం మద్యం పోవాలంటే మహిళల మాంగల్యాలు మంట కలవకూడదంటే జగన్ పోవాలి.. చంద్రన్నే రావాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు సోమవారం ప్రెస్‌నోట్ విడుదల చేశారు. లిలిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం రేట్లను 3 రెట్లు పెంచాడు ఈ జగన్ రెడ్డి. 57 నెలల నెలల పాలన లో సుమారు 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్ళాడు. లినాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారు అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. లినాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారు. జగన్ రెడ్డి నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయి. లిలిరాబోయే



15 ఏళ్ళ పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ.40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్ లో దాచుకొన్నారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో 4 లక్షల బెల్టు షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారు. లిమద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించటం లేదు? అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారు. లిఈ నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే లక్ష కోట్ల కమిషన్ కొట్టేశారు. మిగితా వైకాపా నేతలు కూడా వేల కోట్ల రూపాయిలు కొట్టేశారు. మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి సిండికేట్ ద్వారానే జరుగుతుంది- మద్యం మహమ్మారికి వీరే బాధ్యులు. ఈ నాసిరకం మద్యం పోవాలంటే మహిళల మాంగల్యాలు మంట కలవకూడదంటే జగన్ పోవాలి... చంద్రన్నే రావాలన్నారు.

## ముగిసిన క్రాస్మింటన్ ఛాంపియషిప్-2024 పోటీలు

### - స్టేట్ సెక్రటరీ మనిగే భాస్కర్ నాయుడు వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** క్రాస్మింటన్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మొదటి సారి మదనపల్లెలో స్టేట్ ఓపెన్ ర్యాంకింగ్ క్రాస్మింటన్ ఛాంపియషిప్-2024 పోటీలు జరిగాయి. ఆదివారం జరిగిన ఈ పోటీలలో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో తలపడి తమ ప్రతిభను ప్రదర్శించారు. అన్నమయ్య జిల్లా,పుంగనూరు రోడ్, మదనపల్లె పట్టణంలో గల యంకెఎన్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు స్టేట్ సెక్రటరీ మనిగే భాస్కర్ నాయుడు పర్యవేక్షణలో ఈ పోటీలు కొనసాగాయి. రెండు రోజులుపాటు కొనసాగిన పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో 1వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ ర్యాంకింగ్ క్రాస్మింటన్ ఛాంపియన్‌షిప్ 2023-24 పోటీలు ఈ నెల 24 మరియు 25 వ తేదీలలో అండర్ 8,10,12,14, 16,18,బాలురు మరియు బాలికల,ఓపెన్ సింగిల్ - పురుషులు మహిళలు ఓపెన్ సింగిల్ మరియు డబుల్స్ మరియు మిక్స్‌డ్ డబుల్స్ పోటీలు కొనసాగాయి. ఈ పోటీలలో పురుషులు విభాగంలో జి.పునీత్ విజేతగా,యం.ఆదిత్య నాయుడు రన్నరప్ గా నిలచారు. మహిళల విభాగంలో ఎం.శృతిన్ మొదటి స్థానంలో నిలవగా,2వ స్థానంలో ఎం.లయలు నిలచారు. బాయ్స్ 14 ఏళ్ళలోపు విభాగంలో యం.జగదీష్ నాయుడు మొదటి స్థానంలో,అరుణ్ ప్రకాష్ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకొన్నారు. 12 ఏళ్ళ లోపు బాలుర విభాగంలో వై.హనీష్ నాయుడు మొదటి స్థానంలోను,ఎ.మహీంద్ర బాబు రెండవ స్థానం దక్కించుకొన్నారు. 12 ఏళ్ళలోపు అమ్మాయిల విభాగంలో బి.ప్రణిత రెడ్డి ప్రథమ స్థానంలోను ఎస్.చరణిత బాయి ద్వితియ స్థానం లో నిలిచారు. బాలురు 10 ఏళ్లలోపు విభాగంలో వై.హషన్ నాయుడు ప్రథమ స్థానం,జీవన్ రెండవ స్థానంలో నిలచారు. ఈ సందర్బంగా మనిగే భాస్కర్ నాయుడు మాట్లాడుతూ క్రాస్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,ఆల్ ఇండియా క్రాస్మింటన్ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలు,యువత మరియు ఆసక్తి గల వారిని ప్రతిభ కలిగిన క్రీడాకారులుగా తీర్చిదిద్దడంతోపాటు జిల్లా,రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలలో తలపడే విధంగా ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం యంకెఎన్ స్పోర్ట్స్ అకాడమీ లక్ష్యమన్నారు.





## తొలగించిన చేనేత పింఛన్లను పునరుద్ధరించాలి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తొలగించిన చేనేత పింఛన్లను పునరుద్ధరించాలని,చేనేత కార్మికులకు వర్క్ షెడ్లు మంజూరు చేయాలని మదనపల్లె పట్టణానికి చెందిన బిసి సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు మరియు ప్రజా సోషలిస్టు కూటమి హిందూపూర్ పార్లమెంటు అభ్యర్థి ఓర్సు వీరభాస్కర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందనలో భాగంగా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓర్సు వీరభాస్కర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికుల వర్క్ షెడ్లు చేనేత అర్హులైన నేతన్నలకు 135 మందివి తొలగించడం జరిగిందన్నారు. ఉన్నత అధికారులు లేని లింకులతో పెండింగులో ఉన్నాయని చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే తొలగించిన చేనేత పింఛన్లు మంజూరు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇప్పటికే కష్టాలు ఊబిలో కూరుకుపోయిన చేనేత కార్మికుల సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత కార్మికులు పి.క్రిష్ణా,టి.రమేష్,ధన, కనకమ్మ,క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలో చేరిన వారు టిడిపి కార్యకర్తలే



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల 18వ వార్డు రామయ్యపల్లెలో ఆదివారం వైయస్సార్సీపి నుండి టిడిపిలోకి దాదాపు వందల కుటుంబాలు చేరిన చేరికలు తప్పుడు చేరికలని బూత్ కన్వీనర్ అల్లూరి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆది నుండి మేము పార్టీలో కొనసాగడం జరుగుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపిలోకి చేరినట్లు వచ్చిన వార్తలను మేము వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. మా పార్టీ సభ్యులు రామాయపల్లె ఎస్సీ కాలనీ నుండి వైయస్సార్సీపి కార్యకర్తలు ఏ ఒక్కరూ టిడిపిలోకి చేరలేదన్నారు. టిడిపి పార్టీ వారు వాళ్ళ పార్టీ కార్యకర్తలను వారు పార్టీలోకి చేర్చుకొని పబ్లిసిటీ కోసం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలోకి చేరినట్లు ప్రచారం చేయడం తగదు అన్నారు. వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలోకి చేరిన వారు వైయస్సార్సిపి వారు అని నిరూపిస్తే మేము శాశ్వతంగా రాజకీయాలనుండి తప్పుకుంటాం అలా నిరూపించలేక పోతే మీరు రాజకీయాల నుండి తప్పుకుంటారా అని ఆయన సవాల్ విసిరారు. తప్పుడు ప్రచారాలను తప్పుడు చేరికలను టిడిపికి ఆది నుండి అలవాటే నన్నారు. ఇంత దిగజారుడు రాజకీయాలు టిడిపి వాళ్లకు అలవాటేనన్నారు. ఓటమి భయంతో తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్న టిడిపి నేతలకు వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇప్పటికైనా టిడిపి వారు నిజాయితీగా రాజకీయాలు చేయాలని హితవు పలికారు.

## తెలుగుదేశం పార్టీ తొలిజాబితాకే వైసిపిలో వణుకు



**మైదుకూరు మేజర్ న్యూస్:** తెదేపా నేతలతో కలిసి ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ మాట్లాడుతూతెదేపా జనసేన ఉమ్మడి తొలి జాబితతోనే తాడిపల్లి కంపించిపోయిందని తుది జాబితాతో వైసీపీ మైండ్ బ్లాంక్ కావడం ఖాయం అని అన్నారు.వైనాట్ 175 అంటూ సింగిల్ గా వస్తానన్న సింహం ముఖంలో మొదటి విడత జాబితా చూడగానే భయం కనిపిస్తుందని ఇప్పటి వరకు ప్రకటించింది అభ్యర్థులు కాదు కేవలం సమన్వయకర్తలే అని వైసిపి నాయకుడు వైవి.సుబ్బారెడ్డి చెప్పడం దేవాలయం లాంటి పవిత్రమైన శాసనసభలో ఇప్పటివరకు బూతులు మాట్లాడే ఎమ్మెల్యేలతో, మంత్రులతో భ్రష్టు పట్టించిన వైఎస్.జగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేవిధంగా విద్యావంతులు, వైద్యులు, నేర చరిత్ర లేని మేధావులతో పాటు సామాజికన్యాయం దృష్టిలో వుంచుకుని అన్ని కులాలకు ముఖ్యంగా మహిళలకు పెద్దపీట వేస్తూ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశంపార్టీ తొలిజాబితాను విడుదల చేయడంతో అధికార వైసిపి నాయకుల్లో వణుకు మొదలయ్యిందని ఎటువంటి అభివృద్ధి లేకుండా అధిక ధరలతో ప్రజలపై పెనుభారం మోపి విపరీతమైన పన్నులు వేసి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్మోహన్ రెడ్డి దుష్ట పాలనను అంతమొందించే విధంగా త్వరలోనే తెలుగుదేశంపార్టీ మలిజాబితా కూడా సిద్ధంగా వుందని హెచ్చరిస్తూ తెదేపా నలభై సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకుండానే తమ అభ్యర్థులను ప్రకటించి సమరశంఖాన్ని పూరించిన తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గారిని తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిలబెట్టేవరకూ పసుపు సైనికులుగా విశ్రమించేదే లేదని శపథం చేశారు. ఈ పత్రిక సమావేశంలో కార్యక్రమంలో కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య,కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ తెలుగు వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్,కడప పార్లమెంటరీ బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి. సుబ్బరాజు, నియోజకవర్గ బిసి సెల్ ప్రధానకార్యదర్శి తుట్టే రాము, తెలుగుయువత నాయకులు సిజె.సమర తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసిన బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్** :సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని ఉండవల్లిలోని ఆయన నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిసి రాజంపేటలో టికెట్ విషయంపై జరుగుతున్న అలజడులపై చర్చించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు లిరాజంపేటలో ఎమ్మెల్యే టికెట్ టిడిపి జనసేన నేతలు నాకంటే నాకని బయట చెప్పుకుంటూ తిరగడం వల్ల ప్రజల్లో అలజడి నెలకొందని కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గి ఆవేదన నెలకొందని టికెట్ విషయంపై బాబు ఒక స్పష్టత ఇస్తే గాని అపోహలు తొలగిపోవని తెలిపారు.టికెట్ విషయంపై చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి ఎవరు ఎలాంటి ఆలోచనలు పెట్టుకోవద్దు అని దగ్గర్లోనే మిగిలినవి కూడా ప్రకటిస్తామని బత్యాలకి రాజంపేట టికెట్ పై గ్రీన్ సిగ్నల్ ఇచ్చి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు సోమలరాజు చంద్రశేఖర్ రాజు, హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరి బాలసుబ్రమణ్యం ఇంకా పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## గరుడ వాహనపై శ్రీ రంగనాథుడు

### ఘనంగా 5వ రోజు రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందులలోశ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా సోమవారం ఐదవ రోజు గరుడ వాహనంపైప భక్తులకు దర్శనమివ్వనున్న శ్రీదేవి శ్రీ భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకృష్ణ రాజేష్ స్వామి పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో పర్యవేక్షించిన ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుదికర్ రెడ్డీ పాలక మండల సభ్యులు పొట్టిపాటి మాధవాచారి సోమేశ్వరమ్మ కంబోజి మల్లికార్జున మోటా రాజశేఖర్ బత్తిన వాణి తుమ్మలూరు సురలక్ష్మి వేల్పుల మహేశ్వరి ఆకుల చంద్రావతి ఆలయ ఈవో రమణ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయడమైనది తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### అన్న క్యాంటీన్ 200 రోజులు పూర్తయిన సందర్భముగా

## ప్రొద్దుటూరు సేవారత్న బిరుదు ప్రధానం

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని సోమవారం మన ప్రజా సేవాసమితి వారి ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ 200 రోజులు విజయవంతంగా నిర్వహించిన అన్నక్యాంటీన్ అధినేత సీఎం సురేష్ నాయుడుకి ప్రొద్దుటూరు సేవారత్న బిరుదు ప్రధానం చేశారు. అలాగే అన్న క్యాంటీన్ చైర్మన్ వివిఎస్ ముక్తియార్ కి సిరిపురి సేవారత్న బిరుదును ప్రధానం చేశారు. మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి ఆయుబ్ ఖాన్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి మూడు మొబైల్ ద్వారా భోజనం సదుపాయం ఏర్పాటు చేసి అలాగే అన్న క్యాంటీన్ నందు ప్రతిరోజు 5000 మందికి భోజనం సదుపాయం కలిగించడం పేదవాడి ఆకలి తీర్చడంలో మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులకు ఇక్కడ అన్న క్యాంటీన్లో సౌకర్యం కలిగించడం సంతోషించదగ్గ విషయం అని వివరించారు. అలాగే వివిఎస్ ముక్తియార్ అన్నక్యాంటీన్ ఏర్పాటుకు ఆయన వంతు తోడ్పాటు ఆయన సలహాలతో అన్న క్యాంటీన్ ఇలాగే కొనసాగించాలని తెలిపారు. అలాగే సీఎం.సురేష్ నాయుడు తండ్రి మునిస్వామి నాయుడు వచ్చి ఆయన కూడా ఆశీర్వదించారు. అలాగే



అన్న క్యాంటీన్ ఇంచార్జ్ ఖలీల్, చెన్నయ్య, వంట మాస్టర్ శంకర్, యూపీ ఆనంద్ ఇరువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఈవి సుధాకర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖలీల్, 19వ వార్డు కౌన్సిలర్ మునీర్, మన ప్రజా సేవా సమితి గౌరవ అధ్యక్షులు అరబ్ సా, ఉపాధ్యక్షులు బిటెక్ బాషా, సహాయ కార్యదర్శి మహేష్, మన ప్రజా సేవ సమితి యువత, జహీర్, యూసుఫ్, మధుసూదన్, పీటర్, సంతోష్, అబ్దుల్ ఖాదర్, సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నిర్ణయానికి పార్టీ శ్రేణులు కట్టుబడి పనిచేయాలి

### - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడేందుకు, అభివృద్ధి చేసేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో తీసుకున్న నిర్ణయానికి పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి-జనసేన పొత్తుతో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు వివిధ రకాల అభిప్రాయాల సర్వేల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఎన్నికలలో టికెట్ కోసం ఎంతోమంది ఆశావహులు పార్టీలోపనిచేసినవారు, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉన్నవారు,కొత్తవారు ప్రయత్నాలు చేసినప్పటికీ టికెట్ ఇస్తే గెలవగలరనే ఒక్కరికే టికెట్ లభిస్తుం దన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎంతో మందికి వివిధ రకాల రాజకీయ పదవులు కల్పించి గుర్తింపు ఇచ్చింది చంద్రబాబు నాయుడు ఖరారు చేసిన పార్టీ అభ్యర్థి జయచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం



చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు సంయమనం పాటించి జనసేన నాయకులతో కలిసి వైసిపి అరాచక పాలనను అంతం చేయడానికి ఐక్యమత్యంగా జయచంద్ర రెడ్డిని గెలిపించడానికి పోరాడవలసిన అవసరం ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా టిడిపి జనసేన సంయుక్త ప్రభుత్వ ఏర్పాటు కావాలని వైసిపిని ప్రజలు ఓడించి చంద్రబాబు నాయుడుని సీఎంను చేయడానికి ఎదురుచూస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో షఫీవుల్లా,శత్రుఘ్న, శ్రీనివాసులు, పద్మనాభ తదితరులు పాల్గొన్నారు.

## బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

### -భారీగా హాజరైన కార్యకర్తలు ప్రజలు

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** మునిసిపల్ పరిధిలో లో వై ఎం కాలనీ లో సోమవారం సాయంత్రం బాబుషరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 73వరోజు మునిసిపల్ పరిధిలోని 5వవార్డు నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ,నాయకులు నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు.,ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి గారు తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి,యువనాయకులు బచ్చల వీరప్రతాప్ ,స్థానిక నాయకులు వంగల నారాయణరెడ్డి ధనిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి భూమిరెడ్డి శ్రీనివాసులరెడ్డి పువ్వాడి సురేష్ వంకదారశ్రీను రిటైర్డ్ డిఇ శివారెడ్డి పర్లపాడు రమణారెడ్డి గాలిరామకృష్ణ ద్వారకనాధరెడ్డి చిన్నంశెట్టిపల్లె భాస్కరెడ్డి రాజుపాలెం మాజీ ఎంపిపి ధనిరెడ్డి రామచంద్రారెడ్డి తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు అర్కటవేముల మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఉపసర్పంచ్ గంగాధరెడ్డి మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, కాకుమాని ఆనంద్, యర్రన్న,తలారిపుల్లయ్య, పాములేటి నరసింహులు తదితరులు శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి బోనం గురివిరెడ్డి మార్తల గురివిరెడ్డి గోపవరం లక్ష్మణ్ శెట్టిపల్లె భాస్కర్ బద్వేలి రవీంద్రారెడ్డి సాంబశివుడు జక్కా సింగారయ్య చీమల రాజశేఖరరెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు చెల్లుబోయిన రామకృష్ణ నక్కలదిన్నె సుబ్బారెడ్డి బిబాబు వివేకానందకాలని శివ శెట్టిపల్లె భాసకర్రెడ్డి రాజుపాలెం దస్తగిరి చౌటపల్లె రమణారెడ్డి చౌటపల్లె కన్నయ్య జిసిపుల్లయ్య నారాయణ సత్యనారాయణ ప్రతాపరెడ్డి భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ వద్దిరెడ్డి రామామునిరెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి వెంకటయ్య కేశేపల్లి నాగరాజు గూడామల్లి నాగభూషణ ఆచారి ద్వారకనాధరెడ్డి చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి ద్వారకచర్ల రాఘవరెడ్డి భోగాల గంగిరెడ్డి గండ్లూరు రమణ గూడామల్లి రిటైర్డ్ డిఇ శివారెడ్డి మార్తల గురివిరెడ్డి నంద్యాల ముకుందరెడ్డి చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య నక్కలదిన్నె సుబ్బారెడ్డి వద్దిఓబులేసు దోడియం వెంకటసుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి వెంకటస్వామి బిబాబు చౌటపల్లె రమణారెడ్డి ఈశ్వరరెడ్డి నక్కలదిన్నె దానియేలు మైనార్టీ నాయకులు గఫార్ సొద్దలదిన్నె దస్తగిరి ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీతోనే యువత భవిష్యత్తుకు గ్యారంటీ : పుత్తా నరసింహా రెడ్డి

## చాణిక్య ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో యువత టీడీపీలో చేరిక



**చెన్నూరు మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని యువతకు తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని టీడీపీ కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని 8వ వార్డులో గుగ్గిల చాణుక్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున యువకులు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన యువకులకు కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానిం చారు. చెన్నూరుకు విచ్చేసిన పుత్తా నరసింహా రెడ్డికి యువనాయకుడు చాణిక్య ఆధ్వర్యంలో యువతతో బైక్ ర్యాలీ నిర్వహించి బాణాసంచా పెలుస్తూ పూలతోపుత్తాకుఘనస్వాగతం పలికారు. అనంతరం చాణిక్య ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలో యువతలో ఎప్పుడు లేనంత ఆదరణ చూస్తుంటే సంతోషంగా ఉంద న్నారు. ఒక్క చంద్రబాబు అధికారంలోకి వస్తేనే యువత భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుంద న్నారు. టీడీపీతోనే రాష్ట్రంలో ఉన్న యువత భవిష్యత్తు ముడిపడి ఉందని, గతంలో ఐటీ సెక్టార్‌తో పాటు ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి తెచ్చి లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేసి యువకుల జీవితాల్లో చంద్రబాబు నాయుడు వెలుగులు నిం పారని గుర్తు చేశారు. నేడు జగన్ అధికారంలోకి వచ్చినప్పటికీ ఉన్నత చదువులు చదివిన యువత జీవితాలను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసం చేశారని, ప్రైవేటు, ప్రభుత్వ సెక్టార్లలో ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా యువత జీవితాలను అంధకారం చేశారన్నారు. చంద్రబాబు హయాం లో ఇచ్చిన పధకాలకు కొత్త పేర్లు పెట్టి ఇస్తున్నారే తప్ప కొత్తగా ఏమి ఇవ్వలేదన్నారు. పేదల కోసం తెచ్చిన ఎన్నో పధకాలను తీసివేశారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అందరం జగన్ మోసపు రెడ్డిని ఓటుతో బుద్ధి చెప్పి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రంలో సంక్షేమం,సంపూర్ణ అభివృద్ధితో రాష్ట్రాన్నితీర్చిదిద్దుకుందామనితెలిపారు. అనం తరంచాణిక్యఆధ్వర్యంలోడిన్నర్‌ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సి. రామచంద్రయ్య, యువనాయ కుడు పుత్తా చైతన్య రెడ్డి,ఇందిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,మండల టీడీపీ నాయకులు కే. విజయభాస్కర్ రెడ్డి,ఐ. శివారెడ్డి,మల్లికార్జున రెడ్డి,పి. ప్రతాప్ రెడ్డి,బుజ్జన్న,షబ్బీర్ హుస్సేన్, ముండ్ల శ్రీనివాసులు రెడ్డి,ఆకుల బాబు,కుంచం రామకృష్ణ రెడ్డి,ఆవుల పవన్ కుమార్ రెడ్డి, మన్నూరు అక్బర్,వేల్పుల సుబ్రహ్మణ్యం,యమలమణికంత,చాణిక్య, సుదర్శన్ రెడ్డి,ఆటో బాబు,రాంప్రసాద్, చిన్నయ్య, చెన్నయ్య, జనసేననాయకులు విశ్వనాథ్,శివ, టీడీపీ,జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బద్వేల్ ప్రాంతంలో త్వరలో లెదర్ పార్కును ఏర్పాటు చేస్తాం



**బద్వేల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లిటిల్ క్యాబ్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ కే రాజశేఖర్ పేర్కొన్నారు సోమవారం బద్వేలు పర్యటనకు వచ్చిన ఆయన చర్మకారులసొసైటీ సంబంధించిన స్థలాన్ని పరిశీలించి అన్యాక్రాంతమవుతున్న స్థలాన్ని గుర్తించి అక్కడ లిప్ క్యాప్ సొసైటీ బోర్డు ఉన్న కొందరు ఆక్రమణ దారులు ఆక్రమించడం అన్యాయమని చర్మకార సొసైటీకి ఎంత స్థలం ఉందో ఆ స్థలాన్ని కొలతలు వేయించి ఫినిషింగ్ చేస్తామని హామీ ఇచ్చారు సంబంధం లెదర్ పార్క్ నాకు త్వరలో ఈ బద్వేల్ ప్రాంత మాదిగ కుశ్రమ ఏర్పాటు చేసి నూతన టెక్నాలజీతో శర్మలు తయారు చేయడం చెప్పులు తయారు చేయడం చెప్పులు తయారు చేయడం వంటి అధునాతనమైన పద్ధతులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆ విషయమై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి ప్రారంభోత్సవానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు చర్మకారుల సొసైటీకి ప్రభుత్వం ఇచ్చిన భూమిని అన్యాక్రాంతం కాకుండా చూస్తానని మాదిగ సోదరులందరికీ భరోసా ఇవ్వడం పట్ల మాదిగలం మధ్య ఆయనను అభినందించారు తదనంతరం మాదిగ సోదరులు చైర్మన్ గారిని ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి రాజేశ్వరి దళిత నాయకులు ప్రతాప్ కోడూరు ఓబయ్య పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ములపాటి పిచ్చయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దళిత నాయకులు ప్రసాద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాలకు బాసట



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి 4వ విడత జగనన్న వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి. సుండుపల్లి మండలంలోని ఎం సి ఆర్ కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన నాలుగో విడత జగనన్న వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మరియు జడ్పీ చైర్మన్ అనంతరం సభను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారత కోసమే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే ఆసరాకింద ద్వాక్రా మహి ళలకు రుణ మాఫీ అమలు చేసినట్లు వారు తెలిపారు. అక్కాచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపేం దుకు సీఎం ఆసరాగా నిలబడ్డా రన్నారు. ఆర్థికంగా మహిళలు నిల దొక్కుకుంటే కుటుంబానికి ఆసరాగా ఉంటు న్నారని వారు తెలిపారు. సుం డుపల్లి మండల పరిధిలోని ద్వాక్రా మహిళలకు మంజూరైన నిధు లను చెక్కు రూపంలో అందజేశారు. ఈకార్యక్ర మంలోమండలకన్వీనర్ రామ స్వామి రెడ్డి. రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ అజంతా రాణి. జడ్పీటీసీ ఇస్మాయిల్. ఎంపీపీరాజమ్మ. వైస్ ఎంపీపీ రెడ్డమ్మ. సర్పంచులుఆకులశ్రీనివాసులు. షరీఫ్. సరోజా, వైఎస్సార్సీపీ పార్టీ మండల కన్వీనర్‌సింగల్ ఇండో మధుసూదన్ రెడ్డి. ఎం పీటీసీలు. వైయస్ఆర్సీపీ పార్టీ ప్రజా ప్రతి నిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం



**కడప మేజర్‌న్యూస్ :** క్రీడలు ఆడటం ద్వారా ఆరోగ్యం పెంపొందించ్చు కోవచ్చని ప్రముఖ కాంట్రాక్టర్ వాసుదేవ అన్నారు. శారీరక, మానసిక ఆరో గ్యం కూడా క్రీడల ద్వారా మెరుగుపడుతుందని అన్నారు. క్రీడలు యువతకు జీవితంలో ఒక భాగం కావాలన్నారు. కడప నగరంలోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు నెహ్రూ యువకేంద్ర సహకారంతో కానాల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా కబడ్డీ క్రీడను నిర్వహించారు. ఈ క్రీడలలో ఎనిమిది టీమ్ లు పాల్గొనగా ,అందులో గెలిచిన టీమ్ కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కానాల సేవా ట్రస్ట్ అధ్యక్షుడు ఈశ్వరయ్య, సాయి సేవా సమితి అధ్యక్షుడు సాయి కుమార్ రాజు, సఖి ఫౌండేషన్ షేక్ రహమతున్నిష, మీ కోసం సేవా సంస్థ అధ్యక్షులు విష్ణువర్ధన్,పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకి బాబు ష్యూరిటీ-గ్యారెంటీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర భవిష్యత్తుకి బాబే ష్యూరిటీ, గ్యారెంటి అని టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ జేమ్స్ కొటాల వద్ద నుండి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, రాజుపాలెం మండలం మాజీ ఎంపీపీ శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ పట్టణ అధ్యక్షులు ఈ. వి. సుధాకర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, మాజీ మహిళా ప్రచార కార్యదర్శి నూర్జహాన్, పప్పుల బట్టి రమణ, కొత్తపల్లి పంచాయతీ జేమ్స్ కొట్టాల 10 వ వార్డ్ ఇంచార్జి దాదా పీర్, ఇస్మాయిల్, తిరుపాలయ్య, ప్రసన్న, ధనియాలు, డి.జమాల్, సునీల్, రసూల్, వేణు, గురు మహేష్, సోములవారిపల్లె పంచా యతీ 9 వార్డ్ ఇంచార్జి చలమయ్య, 9 వార్డ్ ఇంచార్జి బిటెక్ బాషా, 8 వార్డ్ ఇంచార్జి చెన్నయ్య, 18 వార్డ్ ఇంచార్జి ఖాదర్ బాషా, షైక్ అన్సర్, పూల బాషా, ముక్తుజ్ హుస్సేన్, బాషా, 19 వార్డ్ కౌన్సిలర్ షైక్ మునీర్, విమల్, పీటర్ రఫీ, 13 వార్డ్ ఇంచార్జి షబ్బీరి, 23,24, వార్డ్ ఇంచార్జి టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖలీల్ భాషా, షేక్ ఖాదర్ వల్లి, జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్ జిలాన్ భాష , కడప జిల్లా పార్లమెంటు మైనారిటీ సెక్రటరీ మహబూబ్ బాషా, బీటెక్ భాష, ఖలీల్, బషీర్, రసూల్, దాదా పీర్, మైను, మస్తాన్, సారధి నాయుడు, గుర్రం రవి జన సేన వంశీ, దస్తగిరి, నిజాం జన సేన వంశీ, నాయబ్ రసూల్,ఉమా రెడ్డి వెంకటరమణ నాయుడు, రమణారెడ్డి, కృష్ణయ్య నాయుడు, జయరాజ్, హిదాయత్, పొద్దుటూరు తెలుగు యువత కార్యదర్శి,టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా

## ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ,గ్రామ ప్రజలు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం ఖాదర్ పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి విగ్రహ కృత ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ,మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో ఆశీర్వదించగా, కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు భారీగా స్వాగతం పలుకాగా నూతన విగ్రహ ప్రతిష్ట అయిన ఆంజనేయస్వామి సన్నిధిలో పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఆశీర్వచనం తీర్థప్రసాదాల అనంతరం ఆలయ కమిటీ వారుఘనంగాశాలువా,పూలమాలతోఘనంగాసత్కరించారు. ఈ కార్యక్ర మంలోఅన్నవరంసుధాకర్‌రెడ్డి,నాగులపల్లిప్రభాకర్‌రెడ్డి,నాయబ్ రసూల్,షరీఫ్, లాల్ భాష, మేకల బాబు, వైవి సుబ్బారెడ్డి,నారాయణ రెడ్డి,నరసింహారెడ్డి, రామాంజనేయులు, నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే విభజన హామీలు సాధ్యం

## వైకాపా, టీడీపీ, జనసేనలను ప్రజలు విశ్వసించరు - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి - శంఖారావం సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**వేంపల్లె మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే విభజన హామీలు సాధ్యపడుతుందని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమ వారం వేంపల్లె నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు అనంతపురం శంఖారావం సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకహెూదా, ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, స్టీల్ ప్లాంట్, పోలవరం, రైల్వేజోన్, మెట్రో రైలు, పారిశ్రామిక కారిడర్, పెట్రో కెమికల్ కాంప్లెక్స్, విభజన చట్టంలోని అంశాలు అమలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు తదితర అపరిష్కృత సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నెరవేరుతా యన్నారు. అందుకు యువత, రైతులు, కర్షకులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. అలాగే బిజెపి ప్రాపకం కోసం ప్రాకులాడుతున్న వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలను ప్రజలు విశ్వసించర న్నారు. వామపక్షాలతో కలిసి కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో సమ న్వయ కమిటీ సభ్యుడు ధ్రువకుమార్ రెడ్డి, రామ కృష్ణ, చెన్నకేశవ, రాజా, ఉత్తన్న, అమర్నాథరెడ్డి, బద్రీ, ఆరుశేర్ల సుబ్బరాయుడు, బాలం సుబ్బ రాయుడు, రవి, పీరుబాషా, వినయ్, రాజు, శివ, మాస్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మాచనపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, మైదుకూరు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డిలు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన శుద్ధినీటి ప్లాంట్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని గ్రామాలలో ప్రభుత్వ ఆధ్వర్యంలో శుద్ధినీటి పథకాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు ఎక్కడున్నా, అక్కడ తక్షణమే అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. అవసరమైన గ్రామాల్లో నూతన బోర్లు ఏర్పాటు చేస్తున్నామని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, మండల ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి , అన్నపుశాస్త్రుపుపల్లి సర్పంచ్, పుత్తా శ్రీనివాసులురెడ్డి , దువ్వూరు మండల కన్వీనర్ చిరాకీ గౌస్ బాషా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోగటం వీరారెడ్డి,కుప్పన్నగారి నాగ సుధారెడ్డి, చింతకుటసుబ్బారెడ్డి,దుర్గం శివ నాగేంద్ర, జెస్టాది రవికుమార్, ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టిడిపిలో చేరిక



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు నాయకత్వాన్ని విశ్వసిస్తూ సోమవారం రాజుపాలెం మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి వెల్లాల భాస్కర్ ఆయన సతీమణి పగిడాల ఎంపీటీసీ ప్రభావతి, తమ అనుచరులు, దాదాపు 50 కు పైగా కుటుంబాలతో రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, కార్యనిర్వాహ కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, రాజుపాలెం మండలం మాజీ ఎంపీపీ శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగాభాస్కర్‌మాట్లాడుతూవైసీపీ లో దళితులకు, బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి, రాజకీయాల్లో కొనసాగాలన్నా, ప్రజా సేవ చేయాలన్నా టిడిపి లో చేరడమే మేలని నిర్ణయించుకొని పార్టీ లో చేరామని తెలిపారు. సురేష్ నాయుడు మాట్లాడుతూ మాజీ జడ్పీటీసీ భాస్కర్, ఆయన సతీమణి, ఎంపీటీసీ ప్రభావతి దంపతులు టిడిపి లో చేరడం ఆనందకరమన్నారు.

## టిడిపికి ఓటు వేసి భవిష్యత్తును కాపాడుకోవాలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి భవిష్యత్తును కాపాడుకోవాలని ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక యర్రగుంట్ల బైపాస్ రోడ్డు లోని రాజీవ్ గాంధీ నేషనల్ పార్క్ (ఎకో పార్క్) లో వాకర్స్ కి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలందరు ప్రొద్దుటూరు, రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఒక్క అవకాశం అంటూ వచ్చిన సీఎం జగన్ హయాంలో ఏపీలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని గుర్తు చేశారు. కావున ప్రజలు ఓటేసేముందు ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీలో నిత్యకృషీవలుడు జంగాల శివరాం రాయల్

- పుట్టిన రోజు వేడుకల్లో కొనియాడిన ప్రముఖులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సమాజ సేవలో ముందుండే జంగాల శివరామ్ రాయల్ ప్రజలకు మరింత సేవ చేయాలని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి,రాష్ట్ర చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి అడపా సురేంద్ర, తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే వెంకటేష్, నాదెండ్ల విద్యాసాగర్ అభిమానులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. పేదలకు సేవ చేయడం ద్వారానే సంతృప్తి అని నమ్మి సామాజిక బాధ్యతగా తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తద్వారా ద్వారా అందరివాడుగా పేరుతెచ్చుకున్న జంగాల శివరామ్ రాయల్ చిరకాలం తన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ అను కున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షిస్తూ కమ్మ వీధి జనసేన పార్టీ కార్యాల యంలో సోమ వారం జన్మదిన వేడుకలను పురస్క రించుకుని గంగారపు రామదాస్ చౌదరి ఆద్వర్యం లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా జంగాలశివరామ్‌రాయల్‌కు జనసేన, తెలుగుదేశం పార్టీ నాయ కులు దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్చాలు అందించి,పూల మాల లు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయ నాయకులు, అతిరధ మహారధులు హాజరై శుభకాంక్షాలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం నిరంతరం శ్రమించే జంగాల శివరామ్ రాయల్ పార్టీ కోసం అహర్నిశల శ్రమిస్తారని కొనియాడారు. పార్టీ కార్యక్రమాలు ఎప్పుడూ నిర్వహించిన ముందుగానే వుండి చురుకుగా పాల్గొనడం,సోషియల్ మీడియాలో చురుకుగా వుంటూ పార్టీ పటిష్ఠం కోసం పని చేయడం సంతోషంగా వుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఆ కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిండునూరేళ్లు సుఖసం తోషాలతో వుండాలని కోరుకున్నారు. అనంతరం జంగాల శివరామ్ రాయల్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలుతెలిపిన నాయకులకు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన మీద అభిమానంతో తనకోసం వచ్చిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ,భవిష్యత్తులోనూ మీ అందరి అభిమానాలు ఇలానే కొనసాగాలని కోరుకున్నారు.

## షిరిడి సాయి స్కూల్ ఫంక్షన్‌కు హాజరైన పుట్టా సుధాకర్ యాదవ్,మాజీ ఎమ్మెల్సీ రామచంద్రయ్య




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రైవేట్ స్కూల్ ఫంక్షన్‌కు హాజరైన పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రయ్య. మైదుకూరు నియోజకవర్గం లోనిదువ్వూరు మండల కేంద్రంలోని షిరిడి సాయి హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ ఫంక్షన్‌ను మేధా విద్యా సంస్థల అధినేత చెన్నంశెట్టి నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేధా సంస్థల అధినేత చన్నంశెట్టి నరసింహులు మాట్లాడుతూవిద్యార్థులు ఉన్నత భవిష్యత్తులో స్థిరపడాలని విద్యార్థులు రాబోయే ఎగ్జామ్స్‌లో శ్రద్ధగా పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని అటు స్కూల్ కు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, శ్రీనివాస విద్యా సంస్థల అధినేత శ్రీనివాసులు, పందిటి మల్హోత్రా తదితరులు హాజరు కావడం జరిగింది.

## ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి తోడుగా ఉండాలి

పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** సోమవారం రాజంపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఫేర్వెల్ డే కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇన్చార్జి ప్రిన్సిపల్ జయలక్ష్మి అధ్యక్షత వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు చక్కగా చదువుకొని రాబోవు పరీక్షల్లో చక్కగా పరీక్షలు రాసి అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వ దిస్తూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి నప్పుడే సమాజం పట్ల మన బాధ్యత పెరుగుతుం దని అలాగే ప్రతి విద్యార్థిని విద్యార్థి కూడా సమా జంలో జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు కొత్త విధానాలను నేర్చుకుంటూ సాంకేతిక పరి జ్ఞానం పెంచుకుంటూ ప్రతి ఒక్కరు కూడా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్ళినప్పుడే జీవితంలో సక్సెస్ అవుతారని ప్రతి ఒక్కరు కూడా తల్లి తండ్రి గురువు దైవం సూత్రాన్ని పాటిస్తూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మర్చిపోకుండా వారు సూచనలతో ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ ఉన్నత స్థితికి ఎదగాలని తద్వారా తల్లిదండ్రులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అనంతరం విద్యార్థినులందరికీ కూడా పరీక్షలు దృష్టిలో పెట్టుకొని వారికి పరీక్ష ప్యాడ్స్ ను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోపాఠశాలఅధ్యాపకులురమణ కే సుబ్రహ్మణ్యం జి సరిత రమణయ్య శ్రీవిద్య ప్రసన్న లక్ష్మి శ్రీనివాసులు నరేష్ తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు

## అస్తవ్యస్తంగా కల్వర్టు నిర్మాణ పనులు

- పట్టించుకోని నాథుడే కరువయ్యాడు - సిఎం ఇలాకాలో ఇంత అధ్వానమా

- నెలల తరబడి పనులతో ఇబ్బందులు - టిడిపి నేత మహమ్మద్ షబ్బీర్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పట్టణంలో ఎక్కడా చూసినా కల్వర్టు నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని టిడిపి నేత మహమ్మద్ షబ్బీర్ ధ్వజమెత్తారు. సోమవారం వేంపల్లెలో జరుగుతున్న డ్రైనేజీ కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో భాగంగా వేంపల్లెలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఎక్కడ పడితే అక్కడ గుంతలు తోగిపెట్టారని, రోడ్లు దారుణంగా తయారైన్నట్లు వాపోయారు. నెలల తరబడి పనులతో ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. సిఎం జగన్ ప్రాతినిధ్యం వహించే తన నియోజకవర్గంలోని వేంపల్లెలో ఇలా జరగడం సిగ్గుచేటన్నారు. నాయకులు, అధికారులు పట్టించుకోని నాథుడే కరువయ్యారని మండిపడ్డారు. అలాగే కడప-పులివెందుల రోడ్ల పరిస్థితి మరి దారుణంగా ఉందన్నారు. ఒకవైపు దుమ్ము, ధూళి మరోవైపు కాలువ నీరుతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. నాలుగు రోడ్ల కూడలిలోని జీవాల మార్కెట్ పోయేదారిలో, ఆటోస్టాండ్ వద్ద కల్వర్టు నిర్మాణం కోసం కాలువ తీసారని, కానీ ఇంత వరకు కాలువపై కల్వర్టు నిర్మాణం చేయలేదన్నారు. కాలువ తవ్వకం వల్ల వ్యాపారస్తులకు తీరని నష్టం జరుగుతోందన్నారు. నెలనెల బాడి గలుకట్టలేనిపరిస్థితినెలకొంద న్నారు. అధికారులు ప్రణాళికలు లేకుండా పనులు చేపట్టారని విమ ర్శించారు. అభివృద్ధి పేరుతో ప్రజ లకు ఇబ్బందులు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారయంత్రాంగంస్పందించి వెంటనేపనులుత్వరితగతిన పూర్తి చేయాలని,లేకుంటేతవ్విన కాలువలపైమట్టివేసి పూడిస్తా మన్నారు. కార్యక్రమంలో టిడిపి రైతువిభాగం అధ్యక్షుడుబాలస్వామిరెడ్డి, నాయకులు పివి రమణ, నాగభూషణం, భాస్కర్, ఎంవి రమణ పాల్గొన్నారు

# తొర్రివేముల గ్రామంలో బాబు షూరిటీ కార్యక్రమంలో సరస్వతమ్మ


బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజవర్గ పరిధిలోని మైలవరం మండలం తొర్రివేముల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బ రామిరెడ్డి తల్లి సరస్వతమ్మ. జ్యోతమ్మ నిర్వహిం చారు,ఈ సందర్భంగా జ్యోతమ్మ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసు కుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయని స్తుం దని అలాగే జమ్మల మడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మె ల్యేగా గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి, రాయల్ కిరణ్, కొండయ్య యాదవ్, సూర్య పెద్దిరాజు, నడిపిఓబుల్‌రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, రామాంజ నేయులు చిన్న ఓబులరెడ్డి, రామకృష్ణ, రామ సుబ్బయ్య, నాగార్జున, విశ్వేశ్వర్ రెడ్డి, రామారావు, వెంకటేష్, పరమేశ్వర్‌రెడ్డి,సుమన్,ఏసన్న,బాలుడు, ముని స్వామి,చెన్నప్ప,రామ్మోహన్, ఓబులేసు, గురివిరెడ్డి, గురు శేఖర్, రాజారెడ్డి, నరసయ్య, బాబు, రాజశేఖర్, గురు శేఖర్, బాలముని,ప్రతాప్, శ్రీను, నడిపి ఓబులేసు, మునిస్వామి, బాల సుబ్బయ్య, సురేష్, సుధీర్, వర్ధన్, చైతన్య, గణేష్, నవీన్, బాల ఓబులేసు, గుండెకాయ, దేవదానం, ఉపేంద్ర, మహేంద్ర, సతీష్,చిన్న చిన్నప్ప, సుదర్శన్ రెడ్డి, ఫిలిప్, ప్రసాద్, ఇమామ్ హుస్సేన్, లోకేష్, తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చేనేత రంగానికి మహర్దశను తీసుకొస్తా

– రాజంపేట పార్లమెంట్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థి ఆనంద్ యాదవ్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తనకు ఒక అవకాశం కల్పిస్తే చేనేత రంగానికి మహర్దశను తీసుకొస్తానని రాజంపేట పార్లమెంట్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థి తుర్లు ఆనంద్ యాదవ్ స్పష్టం చేశారు.సోమవారం ఆయన మదనపల్లె పట్టణం,సిల్క్ టౌన్ నీరుగట్టివారిపల్లె విస్తృతంగా పర్యటించి చేనేతల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తుర్లు ఆనంద యాదవ్ మాట్లాడుతూ చేనేతల సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అధికార,ప్రతిపక్ష పార్టీలు చేనేతల సంక్షేమానికి చేసింది శూన్యమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతో చేనేత కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. సరైన ఉపాధి లేక,చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే చేనేతల తలరాతలు మారుస్తానన్నారు.ఇందులో భాగంగా కరపత్రాలు పంపిణీ చేసి తనకు ఒక అవకాశం కల్పించాలని విజ్ఞప్తిచేశారు.ఈకార్యక్రమంలో నవీన్ యాదవ్, రఫీ,శ్రీనాథ్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,గిరి పాల్గొన్నారు.

# రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వినతి



**చెన్నూరు మేజర్ న్యూస్ :** మండలంలోని గోసుల కల్యాణ మండపం నుంచి చెన్నూరు పాత బస్టాండ్ మీదుగా కొండపేట, కనపర్తి,బలిసింగాయపల్లి, కైలాసగిరి కోన, షుగర్ ఫ్యాక్టరీ గ్రామాలకు వెళ్లే రహదారి జాతీయ రహదారి నుంచి చెన్నూరు పాత రోడ్డుకు వెళ్లి దారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని చెన్నూరు చెందిన మైనార్టీలు, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి చెన్నూరు పాత బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వద్ద వరకు ర్యాలీగా వచ్చి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం రహదారి సమస్య శాశ్వత పరిష్కారం కోసం డిప్యూటీ తహశీల్దార్ వెంకట రమణకు వినతి పత్రం అందజేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతు ఎన్నో సంవత్సరాల నుండి రాకపోకలు సాగిస్తున్న రహదారిని ఉన్న పలంగా జాతీయ రహదారి అధికారులు మూసి వేస్తామని రావడం అన్యాయమన్నారు. జాతీయ రహదారి వేయకముందు ఇదే రహదారిపై రాకపో కలు జరిగేవని,చెన్నూరే కాక ఇతర గ్రామాల ప్రజలు కూడా జిల్లా కేంద్రానికి ఇదే దారిలో ప్రయాణాలు సాగిస్తున్నారన్నారు. అంతేకాకుండా మండలంలోని అన్ని కార్యాలయాలు వెళ్లేందుకు దారిసులభంగాసౌకర్యంగా ఉంటుం దన్నారు.ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న దారిని ఇప్పుడు మూసేస్తే మేము గ్రామంలోకి ఎలా రాకపోకలు సాగించాలని ప్రశ్నించారు.ఈ దారిని మూసేస్తే చెన్నూరు గ్రామంలో నుంచి చెన్నూరు పాత ఊర్లోకి రావాలంటే ఇరుకు సంధుల్లో ప్రయాణిం చాలంటే ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు.ఈ దారితో ఎన్నో ఏళ్లుగా లేని ఇబ్బంది ఇప్పుడు ఎందుకు వచ్చిందని జాతీయ రహదారి వెంబడి చిన్న గ్రామాలు ఉన్న దగ్గర కూడా యూటర్న్ ఉందని అయితే చెన్నూరు నుండి ఇన్ని గ్రామాలకు వెళ్లే దగ్గర యూటర్న్ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. అన్ని గ్రామాల దగ్గర ఎలాగైతే యూటర్న్ ఉందో మా గ్రామంలోకి వచ్చే దారి కూడా ఇలాగే చేయాలనీ వారు డిమాండ్ చేశారు.మండలానికి ఎవరైనా అధికారులు కొత్తగా వచ్చిన ప్రతిసారి ఈ సమస్య పునరావృతం అవుతుందన్నారు. భవి ష్యత్తులో మా ఈ సమస్య పునరావృతం కాకుండా అధికారులు, ప్రజాప్రతి నిధులు అందరూ కలిసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారాన్ని చూపాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు,ప్రజా ప్రతి నిధులు,ప్రజా సంఘాల నాయకులు,ఆటో డ్రైవర్లు, చెన్నూరు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పులివెందుల జేఎన్టీయు కళాశాల బీటెక్ ఫలితాలు విడుదల



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో జనవరి/ ఫిబ్రవరి -2024 నెలలో నిర్వహించినటువంటి బీటెక్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్‌ఆర్ 23 రెగ్యులర్, రెండవ, మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్ ఆర్20 రెగ్యులర్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ యం. సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. బీటెక్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలకు 304 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 158 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. బీటెక్ రెండవ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలకు 337 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 195 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. బీటెక్ మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలకు 343 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 255 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు గాను పరీక్ష కేంద్ర విభాగాది పతులైన ప్రొ డాక్టర్ ఎస్.హుస్సేన్ వలి డాక్టర్ యం.సాంబయ్య లను ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు.పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్‌లో పొందుపరిచామని, విద్యార్థులు వెబ్ సైట్‌లో పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ యం. సూర్యనారాయణ ,పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్మెంట్ ల విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

# హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం



**వల్లూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆదేశానుసారముగా వైఎస్ఆర్ కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో, వల్లూరు మండల పరిధిలోని వేదాస్పబ్లిక్ స్కూల్ నందు ఎయిడ్స్ పై కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హెచ్ఐవి ఎయిడ్స్ ఎలా వ్యాప్తిచెందుతుందిఅదేవిధంగాఎయిడ్స్‌వ్యాధిగ్రస్తులపట్ల వివక్షత చూపకూడదు ,అదేవిధంగా 1097 టోల్ ఫ్రీ నెంబర్, సీజనల్ వ్యాధులు, మార్చి 3న జరిగే పోలియో చుక్కల కార్యక్రమం గురించి, తదితర అంశాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో కేసీ నటరాజ్ బృందం వారు నాటికల ద్వారా జానపద గీతాలుద్వారాఅవగాహనకల్పించడంజరిగింది.ఈ కార్యక్రమానికి రాయలసీమ జానపద కళాకారుల సంఘం కళాకారులు, వేదాస్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ స్టాప్ పవన్ సార్, ఎల్ డబ్ల్యు , బేబీ,పాల్గొన్నారు

# పోలియో చుక్కలు వేయిద్దాం అంగ వైకల్యాన్ని నివారిద్దాం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** మర్చి మూడవ తేదీన జరిగే పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయ వంతం చేయాలనీ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలు అందరికి తప్పక పోలియో చుక్కలు వేయాలి అని సోమవారం ప్రొద్దటూరు మండల సభాభవనం నందు జరిగిన పల్స్ పోలియో శిక్షణా కార్యక్రమంలో కామనూరు పి హెచ్ సీ వైద్యాధికారి డా హనీఫ్ బాబా పై విదంగా పేర్కొన్నారు. సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ శిక్షణ లో మాట్లాడుతూ కామనూరు పి హెచ్ సీ లో నాలుగు రూట్ లలో నలభై ఆరు కేంద్రాలలో ఒక మొబైల్ టీం ద్వారా ఐదు వేల నాలుగు వందల యాభై ఒక మందికి చుక్కలు మొదటి రోజు కేంద్రాల్లో లో వేస్తారని ఏ కారణం వల్ల నైనా చుక్కలు వేసుకోని వారికి ఇంటింటికి తిరిగి వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీ హెచ్ ఓ కృష్ణమ్మ సూపర్ వైజ ర్ బి ఏ వర ప్రసాద్ చంద్రకళ అంగన్వాడీ సూపర్ వైజర్ కళావతి హెల్త్ అసిస్టెంట్స్ సుబ్బయ్య లక్ష్మి నారాయణ అంగన్వాడీ టీచర్స్ సీహెచ్‌ఓలు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఆయాలు వాలంటీర్స్ పాల్గొన్నారు.

# తహసీల్దార్ రమాదేవిని సన్మానించిన ఎండియు ఆపరేటర్లు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఇటీవల మదనపల్లె మండల నూతన తహ సిల్దారుగా బాధ్యతలు చేపట్టిన రమాదేవి,సిఎస్ డిటి రెడ్డప్పలను సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు మదనపల్లి ఎండియు ఆపరేటర్లు ఘనంగా సన్మానించుకున్నారు.ఎండియు ఆపరేటర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్,పట్టణ అధ్యక్షులు షాకీర్,పట్టణ ఉపాధ్యక్షులు క్రాంతి, రూరల్ అధ్యక్షులు నవాజ్,ఆపరేటర్లు అశోక్,గౌస్,ముబారక్, మస్తాన్,అబిద్, జాకబ్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ మదనపల్లి తహసిల్దారుగా రమాదేవి నియామకం హర్షణీయ మన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆమె చొరవ చూపుతారన్నారు.వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగిన ఉద్యోగిగా రమాదేవికి గుర్తింపు ఉందన్నారు.అదేవిధంగా ఎండియు ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశామని,అందుకు ఆమె సానుకూలంగా స్పందించారన్నారు.తహసిల్దారు ఆదేశాల మేరకు ప్రజలకు సకాలంలో రేషన్ సరఫరా చేస్తున్నామని, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# 11వ రోజు ప్రచార హోరు

### అడుగడుగునా ఘన స్వాగతం, జన నీరాజనం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు వైసీపీ శాసనసభ అభ్యర్థి, ఎమ్మెల్యే రాచమలు శివప్రసాద్‌రెడ్డి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార హోరు సోమవారానికి 11వ రోజుకు చేరు కుంది. 10,11 ఎన్నికల వార్డులలో ఉదయం 7 గంట లకే ప్రచారం ప్రారంభమైంది. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచ మల్లు రమాదేవి ని స్థానిక నాయకులు గజమాలతో సత్కరించారు. సుబ్బిరెడ్డి కొట్టాల చౌడమ్మ దేవాలయం నుండి ప్రారంభమైన ప్రచారంలో ముందుగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన, ఆయన సతీమణి, కుమారుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి రెండు వార్డులలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికలలో తిరిగి వైసీపీ ప్రభుత్వాన్నే గెలిపించాలని కోరారు. వార్డులలో స్థానిక ప్రజల స్పందన అనూహ్యంగా వుందని, జగన్ పాలనా దక్షత, సంక్షేమం, తన అభివృద్ధి, తమ స్థానిక నాయకత్వం ప్రజలతో మమేకమైన తీరు తమని తిరిగి గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు వైసీపీ కే వుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, పదో వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, 11వ వార్డు ఇంచార్జ్ కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, గరిశపాటి వంశీ తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్
**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం
**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ, పీలేరు రూరల్, వాయల్పాడు
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట,
ఓబులవారిపల్లి, పెనగలూరు
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,తంబళ్లపల్లె, పెద్దమండెం,
కురుబలకోట

కడప వైయస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# వాలంటరీల సేవలు అభినందనీయం

### వాలంటరీలకు వందనం కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



**కమలాపురం మేజర్ న్యూస్ :** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులు అన్ని విధాల సేవకులు వాలంటీర్లు అని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వాలంటరీలకు వందనం కార్యక్రమంలో భాగంగా కమలాపురం అలాగే వల్లూరు మండలంలో మండల పరిషత్ కార్యాలయంలలో వాలంటరీలకు సేవా మిత్రా, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను అందజేసిన ఎమ్మెల్యే, సోమవారం నియోజకవర్గ పరిధిలోని వల్లూరు మండలంలో మొదటగా పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి తో కలిసి వాలంటరీలను ఘనంగా సన్మానించారు, అనంతరం అదే రోజున కమలాపురంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోకి కూడా ముఖ్యఅతిథిగా పాల్గొని అక్కడ వాలంటరీలను ఘనంగా సన్మానించి అవార్డులను అందజేసిన రవీంద్రనాథ్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్యానికి ప్రత్యేకగా దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో వాలంటరీల వ్యవస్థను స్థాపించారు అన్నారు, వాలంటరీలతో సేవలు అందిం చడం అభినందించదగ్గా విషయం అన్నారు, కరోనా వచ్చినప్పుడు కష్టకాలంలో వాలంటరీలు తమ ప్రాణాలను



పెట్టి ప్రజలకు సేవలు అందించడం జరిగిందన్నారు, అర్హత గల పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అవినీతికి తావు లేకుండా పారదర్శకముగా, సేవా బావముతో వాల ంటరీలు అందిస్తున్నారంటే ఆ ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న నవరత్నాలతో పాటు వివిధ పథకాలు నేరుగా ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు, ఇటువంటి కార్యక్రమం సచివాలయ వ్యవస్థతోనే సాధ్యమని అన్నారు, ప్రతిపక్షాలు తాము అభివృద్ధి చేస్తూ ఉంటే ఓర్వ లేకనే బురద చల్లడం సరైన పద్ధతి కాదని తెలిపారు, దళారులతో పని లేకుండా జగనన్న బటన్ నొక్కి నేరుగా పేదలకు సాయం అందించడం ప్రజలు మరిచిపోలేరని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు, ఈవోపిఆర్ డిలు, రాష్ట్ర వైసీపీ జనరల్ సెక్రెటరీ ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీపీ శివకుమార్ రెడ్డి,



ఎంపీటీసీలు గంగయ్య, సుబ్బరాయుడు, ఆర్టికల్చర్ అడ్వైజర్ ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ గండి భారతి, మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి, జడ్పిటిసి సభ్యుడు సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోల్ల శ్రీనివాసులు రెడ్డి, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ ఎన్సి పుల్లారెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..


సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనా లు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిది ద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# ఎగువ రామాపురంలో వైసీపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ డీ సీ గోవిందరెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లోని ఎగువ రామాపురం గ్రామపంచాయతీ నందు సోమవారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అతిపెద్ద గ్రామపంచాయతీ అయిన ఎగువ రామా పురం కలసపాడు మండల కేంద్రానికి దూరంగా ఉన్న,మండలంలోనిగ్రామాలు రెడ్డిపల్లె ,గంగాయిపల్లె నీలాపురం,ఎగువ తంబళ్ళపల్లే, ఎగువ రామాపురం, దిగువపల్లే సింగరాయపల్లే గ్రామాలకు సంబంధించి రెండవ వైసిపి పార్టీ కార్యాలయం ను ఏర్పాటు చేసి పార్టీ కార్యాలయం ను ప్రారం బించ డమైనదని అయన తెలిపారు. జేడ్పీటీసీ ,ఆంకన గురివిరెడ్డి , ఎంపీపీనిర్మలానారాయణ,సీనియర్‌వైసిపి నాయకులు రామకృష్ణ రెడ్డి, మండల కన్వీనర్ సుదర్శన్, జీసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి , టూరిజం స్టేట్ డైరెక్టర్ పోకలరామకృష్ణారెడ్డి ,వైసిపి నాయకులు సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ మస్తాన్ ,ఎంపీటీసీ దామోదర్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సింగరయ్య యాదవ్,బీసీ సెల్ మండల కమిటీ అధ్యక్షుడు సురేష్ , సుబ్బరెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు యువకులు పాల్గొన్నారు.



# మేడా రఘునాథ్ రెడ్డికి ఘనంగా సన్మానం



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి కి, వైఎస్ ఆర్సీపీ మండల ఇంచార్జి మేడా మధుసూదన్ రెడ్డిని సిద్దవటం మండలానికి చెందిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, వైఎస్ఆర్సీపీ రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కే.వి సుబ్బయ్య, రావుల సుబ్బారెడ్డి లు ఘనంగా సోమవారం సన్మానించారు. అలాగే రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి ఒంటిమిట్ట కోదండరామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగాఆయన్ను శాలువాతో సన్మానించారు. అంతేగాక ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డిశ్రీనివాసులురెడ్డి,నిమ్మకాయలప్రసాద్‌రెడ్డి,జెడ్పీటీసిసభ్యులు శ్రీకాంత్ రెడ్డి,కుప్పంసుబ్బారెడ్డి,రాజశేఖర్ రెడ్డి, యల్లారెడ్డి లు ఆయన్ను సన్మానించారు.



# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రైతు నేత

- ఆవుల వెంకటరమణ ఉరఫ్ ఏవి.రమణ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మైదుకూరునియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రైతు నేత ఆవుల వెంకటరమణ ఉరఫ్ ఏవి.రమణకు ఒకసారి మీ ఓటు వేసి మీ సహాయ ,సహకారాలు అందించాలని మైదుకూరు పట్టణంలో రైతులను కలిసి కోరుతున్న దృశ్యం. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ విద్యార్థి దశ ప్రస్తుతం రైతు నేతగా మైదుకూరు నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే ప్రతి ఉద్యమంలో పాల్గొంటూ నియోజకవర్గం పైన పూర్తి అవగాహన కలిగి ఉన్న ఏవి.రమణకు ఓటు వేసి ఆ అవకాశం కలిగించడం వల్ల మైదుకూరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సౌకర్యాల కోసం, రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజా ఉద్యమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్థానాన్ని తెలిపారు కార్యక్రమంలో రైతు నేత పుష్పరాజ్ రైతులు సిద్ధవటం వెంకట్ రమణ, భూమిరెడ్డి రాముడు, గజ్జలయ్య, సాల్మన్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రూ 20 లక్షలతో చర్చి నిర్మాణానికి భూమి పూజ

- శాసనసభ్యులుశెట్టిపల్లె రఘురామిరెడ్డి

- వైకాపా సమన్వయకర్తశెట్టిపల్లె నాగిరెడ్డి

-రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులుఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి



చర్చికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మాచనపల్లె గ్రామంలో 20 లక్షల రూపాయలతో చర్చి నిర్మాణానికి భూమి పూజ మైదుకూరు శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, మైదుకూరు వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపేలురెడ్డి లు సోమవారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల వారికి మేలు చేసిందన్నారు. రాబోయే సాధారణ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ వైకాపాకు మద్దతు పలకాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కానాల జయ చంద్ర రెడ్డి,కానల ఓబులకొండారెడ్డి, జెసియస్ నియోజకవర్గ కన్వీనర్స్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, యేమిరెడ్డి చంద్ర ఓబుల రెడ్డి, సర్పంచ్ కాసా సుదర్శన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చెంద్రాయుడు,మాజీ ఎంపీటీసీ వీర మోహన్ యాదవ్, చింతకుంట సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ చిరాకి గౌస్ బాషా, శివ నాగేంద్ర, చర్చి ఫాదర్, మాచన్నపల్లె ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ భవనాన్నిప్రారంభించిన కొరముట్లశ్రీనివాసులు

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** పెనగలూరుమండలం కట్టావారిపల్లి నందునూతనంగానిర్మించినగ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి వైస్ ఎంపీపీ కొండూర్ విజయ్‌రెడ్డి ఈకార్యక్రమంలోమండలంకన్వీనర్‌చక్రపాణి,ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి , డిప్యూటీ తహసీల్దార్ మురళి ,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,సర్పంచ్ బాలు మోహనమ్మ, బాలు శివయ్య నాయుడు , కస్తూరి కృష్ణయ్యనాయుడు,కట్టారామాంజినేయులునాయుడు,మన్నూరు సుబ్బా రాయుడు నాయుడు, బాలు నాగేశ్వర నాయుడు, కట్ట మున్నయ్య నాయుడు, కట్ట గోపాలయ్య నాయుడు, మండలం అధికారులు నాయుకులు పాల్గొన్నారు.

# పుట్టా సుధాకర్ యాదవ్‌ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన టిడిపి అధిష్టానం

- మైదుకూరులో అఖండ విజయం తనదేనంటున్న పుట్ట సుధాకర్ యాదవ్

- కడప జిల్లా మైదుకూరు టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ రాజకీయ నేపథ్యం

- పుట్టవీరి వియ్యంకులు ...1. యనమల రామకృష్ణుడు 2. తలసాని శ్రీనివాస్ యాదవ్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పేరు : పుట్టా సుధాకర్ యాదవ్ (2011లో టీడీపీ పార్టీ నుండి రాజకీయం మొదలు పెట్టారు)తండ్రి పేరు : పుట్టా వెంకట సుబ్బయ్యతల్లి పేరు : పుట్ట పోలమ్మవిద్యా అర్హత :ఇంటర్ పుట్టా సుధాకర్ యాదవ్ సతీమణి పేరు : విజయలక్ష్మి వీరికి ఇద్దరు సంతానం...1. పుట్టా మహేష్2. పుట్టా రవికుమార్ వీరి వియ్యంకులు 1. యనమల రామకృష్ణుడు 2. తలసాని శ్రీనివాస్ యాదవ్‌రాజకీయం: 2014, 2019,టిడిపి తరపున మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటమి టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా నియమితుడు : 11-04-2018టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టింది: 28-04-2018 టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా రాజీనామా : జూన్ 2019ప్రస్తుత రాజకీయం: 2024 సంవత్సరంలో మూడోసారి టీడీపీ తరపున మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు అధిష్టానం ప్రకటించడం జరిగింది.మైదుకూరు బరిలోకి పుట్టా సుధాకర్ యాదవ్ , మరింత దూకుడు పెంచి గెలుపే పరమావధి గా, మైదుకూరు ప్రజల మన్ననలు పొంది, తొలిసారి



అసెంబ్లీ లో అధ్యక్ష అనడానికి సంసిద్ధం అంటున్న పెద్దలు, సౌమ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ మైదుకూరు రాజకీయ చరిత్ర లో 900 కోట్ల అభివృద్ధి తో ఉర్దూ కళాశాల, 100 పడకల ఆసుపత్రి,టీటీడీ అనుసంధానం తో మాధవరాయ ఆలయం, సిమెంట్ రోడ్లు, తెలుగుగంగ నీటి తో చెరువులకు నీటి సరఫరా, రైతులకు గిట్టుబాటు ధరలతో ఉల్లి కొనుగోలు, ఇలా అనేక అభివృద్ధి పనులు చేసి, పేదవాడికి దగ్గరైన ఒక సామాన్యుడు కి తెలుగుదేశం పార్టీ లో గౌరవం దక్కటం, పార్టీకి వీర విధేయుడు గా చంద్రబాబు నాయుడు గారి కి అత్యంత నమ్మకస్తుడుగా బడుగు, బలహీన,దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల ప్రతినిధిగా బరిలోకి దిగుతున్న పుట్ట సుధాకర్ యాదవ్ గారి ని మైదుకూరు ప్రజలు ఆశీర్వదిం చాలని, ఆయన గెలుపుకోసం మనమందరం శ్రమించి నిజాయితీ గల నాయకుడు ను గెలిపించుకుందాం, రా కదలిరా!తెలుగుదేశం పిలుస్తోంది!!రా కదలిరి రా!! సైకిల్ గుర్తు కే మన ఓటు, జై తెలుగుదేశం, జై పుట్ట సుధాకర్ యాదవ్ , మన మైదుకూరు, మన తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పుట్టా సుధాకర్ యాదవ్‌కి బలాన్ని చేకూర్చే విధంగా ఉన్నారని ఈసారి మైదుకూరు నియోజకవర్గం లో భారీ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ సైకిల్ జెండా చక్కర్లు కొడుతూ ఎగర పోతుందని పుట్టా సుధాకర్ యాదవ్ ప్రచారం ప్రజా సమస్యలపై పోరాటం వార్డు సమస్యలపై సొంత ఆర్థికపరమైన ఖర్చులు సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తూ ప్రజా ఆదరణ పొందుతున్నారని మైదుకూరు వాతావరణంచూస్తేనేఅర్థమవుతుందని ప్రజాభిప్రాయంగా తెలపడం జరిగింది.మైదుకూరు నియోజకవర్గ ప్రజలందరి మనసుల్లో నిలిచి ఉన్న నాయకుడు స్నేహశీలి మృదుస్వభావి పుట్టా సుధాకర్ యాదవ్‌ని టిడిపి ధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరు పేరునా శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు అంబరాన్ని అంటాయి.అధికారంలో లేకున్ననూ మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధికి వెనుదీయని దమ్మున్న



నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్ ఇలాంటి గొప్ప నాయకుడు మనకు ఎమ్మెల్యేగా ఉంటే నియోజకవర్గ పరిధిలో అన్ని వర్గాలకూ మంచి ఖచ్చితంగా జరిగి తీరుతుంది.ఎవరికే సమస్య వచ్చినా నేనున్నాను మీవెంటే నేనుంటాను" మీ సమస్యను నాసమస్యగా భావించి మిమ్మల్ని నడిపిస్తాను అనే చరిష్మా కలిగిన ఏకైక నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్‌ని కరోనా టైంలో ఎంతోమందికి ఆర్థికపరంగా సహాయ సహకారాలు తమ హాస్పిటల్ నందు ఉచిత వైద్యం నిర్వహించడం జరిగిందనిఅలాంటి నాయకున్ని మనం దరం ఒక్కటై 2024 సాధారణ ఎన్నికల్లో గెలిపించుకుంటే మన నియోజకవర్గ ప్రజలందరికీ కూడా కులమతాలకుఅతీతంగాగొప్పఅభివృద్ధి జరుగుతుందనేది అక్షరసత్యం. మహాజనులైనటు వంటి మేధావులందరూ కూడా కలసి గెలుపు బాధ్యతను మన భుజస్కంధాలపై మోయవలసిన సమయం ఆసన్నమైంది.జై పుట్టా సుధాకర్ యాదవ్ జై జై తెలుగు దేశం పార్టీ అంటూ పుట్టా సుధాకర్ పై తమ అభిమానాన్ని ఈసారి మైదుకూరు అఖండ విజయ బాటలో ఓటు రూపంలో చూపెడతామని అటుప్రజలునాయకులుకార్యకర్తలు కంటభరితమైన నమ్మకంతో ముందుకు సాగుతున్నారు.



# ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలకు జెడ్ ప్లస్ భద్రత కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్యా రాజశేఖర్ నాయక్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలకు జెడ్ ప్లస్ భద్రత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్యా రాజశేఖర్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు చేపట్టిన అనంతరం పార్టీ పటిష్టంగా తయారవుతోందన్నారు.అంతేకాకుండా షర్మిలకు విపరీతమైన క్రేజ్ పెరిగిందన్నారు.ఆమె భద్రతను దృష్టిలో ఉంచుకొని జెడ్ ప్లస్ భద్రత కల్పించాల్సిన ఆవశ్యకత రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు.ఇక అనంతపురంలో జరిగిన న్యాయ సాధన సభకు రాష్ట్రం నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు తరలి రావడం వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు సంకేతమన్నారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రసంగాలు ఎంతగానో ఆకట్టుకొని,పార్టీ శ్రేణులకు నూతన ఉత్తేజాన్నిచ్చాయనడంలో సందేహం లేదన్నారు. భారతదేశ,ఏపీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి, రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందన్నారు.మదనపల్లె నియోజకవర్గంలోని దివ్యాంగులకు తన సొంత నిధులతో ట్రై మోటర్ సైకిళ్లను అందజేస్తానన్నారు.చట్టాలను



అతిక్రమించినఅధికారులపైచర్యలు తప్పవని, భూకబ్జాదారులభరతంపడతామని హెచ్చరించారు. అత్యంత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు మరోసారి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఐ స్మార్ట్ బజార్‌లో డిస్కౌంట్‌తో అమ్మకాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోండి




**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** మునిసిపల్ పరిధిలో ఐ స్మార్ట్ బజార్ నందు డిస్కౌంట్‌తో అమ్మకాలు జరుగుతున్నాయని, ప్రొద్దుటూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు అబ్దుల్లా తెలిపారు. సోమవారం స్థానిక కోనేటి కాల్వ వీధిలోని రామాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఐ స్మార్ట్ బజార్ ను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు అబ్దుల్లా మాట్లాడుతూ ఇంటికి కావాల్సిన వస్తువులు, మెన్స్ వేర్, ఉమెన్స్ వేర్, కిడ్స్ వేర్, షూస్, పర్సనల్ కేర్, ఎలక్ట్రానిక్ ఐటమ్స్, కిచెన్ వేర్ వస్తువులు తమ దుకాణంలో ఆన్లైన్ కన్నా తక్కువ ధరలతో లభిస్తాయని వివరించారు. దాదాపు 50 నుండి 90 శాతం డిస్కౌంట్ ప్రారంభోత్సవ ఆఫర్ క్రింద అందుబాటులో వుందని తెలిపారు.

## సుందరయ్య నగర్ సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు మున్సిపల్ పరిధిలోని 22,వవార్డ్ సుందరయ్య నగర్ వాసుల సమస్యలనుపరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.సోమవారం మైదుకూరు తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ వాసులతో ధర్నా నిర్వ హించారు.ఈసందర్భంగా సిపిఎంజిల్లాకార్యదర్శి జి.చంద్రశేకర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్,జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్ మాట్లాడుతూ కాలనీలో గత 7,సంవత్సరాలుగా దాదాపు 150 కుటుంబాల మైనార్టీ పేదలు జీవనం సాగిస్తున్నారని కాలనీలో ఎటువంటి మౌలిక సదుపాయాలులేకపోవటంతోతీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు, పేదలు నివాసంవున్న చోట వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఇంటింటికీ తిరిగిన అధికారపార్టీఎమ్మెల్యే కు సుందరయ్య నగర్ ఇండ్లు కనిపించకపోవటం దురదృష్టకరమని వారు పేర్కొ





న్నారు.మున్సిపాలిటీ నడిబొడ్డులోవున్న కాలనీలో వీధిదీపాలు,రోడ్లులేవని కాలనీ ప్రజలే మట్టిరోడ్లు ఏర్పాటుచేసుకున్నారనివారుతెలిపారు, ఇండ్లకుడోర్ నంబర్లు,విద్యుత్ మీటర్లు, ఏర్పాటుచేయాలని డీకేటీ పట్టాలు మంజురు చేసి పక్కా భవనాలు మంజూరు చేయాలనివారుడిమాండ్చేశారు, అనంతరం డిప్యూటీతాహసిల్దార్వారికివినతిపత్రాన్ని అంద జేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్,మండలకమిటీసభ్యులు గురయ్య, బిబినాయ కులురవి,సుధాకర్, ఇమాం,గంగమ్మ, బాలరాజు, సుబ్బమ్మ, వెంకటేష్, తది తరులు పాల్గొన్నారు.



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు మండలంలో అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 554రైల్వేస్టేషన్లు , 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు అండర్ పాస్ లు ప్రారంభోత్సవంలో భాగంగా సోమవారం మధ్యాహ్నం బొజ్జవారిపల్లి పల్లి పంచాయతీ బంగ్లామిట్ట నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ,సర్పంచ్ సుబ్బయ్య,గోపి,హరికృష్ణ రెడ్డి,ఉప సర్పంచ్ సిద్దు రాయల్, ఎక్స సర్పంచ్ సుబ్రహ్మణ్యం,ప్రతాప్ రెడ్డి,బాబుల్ రెడ్డి, రైల్వే అధికారులు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పి మడమ తిప్పిన జగన్



**చెన్నూరు మేజర్ న్యూస్ :** గత ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విడతల వారిగా మద్యం నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్నా హామీ పై మాట తప్పి మడమ తిప్పారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం మద్యం రద్దు చేస్తామని చేయకపోగా 4 లక్షల బెల్ట్ షాపులను ప్రభుత్వమే నడుపుతూ ప్రజల డబ్బును దోచుకొని నాసిరకం మద్యం అమ్మి వారి ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు.ఈ నాసిరకం మద్యం త్రాగి ఎంతో మంది అనారోగ్యం పాలయారని అలాగే చాలా మంది చనిపోయారని ప్రజలకు తెలిపారు.మద్యం రేట్లు మూడింతలు పెంచి 57 నెలల పాలనలో 2 లక్షల కోట్లు మద్యం అమ్మి ఈ ప్రభుత్వం నడిపిస్తున్న పెద్దలు దాదాపు లక్ష కోట్లు సంపాదించారన్నారు.మద్యం షాపులో నగదు లావాదేవీలు జరుగుతున్నాయని డిజిటల్ పేమెంట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.ఈ నాసిరకం మద్యం మత్తులో యువత నేరాలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలో అత్యాచారాలు పెరిగాయాన్నారు.రాబోవు 15 సంవత్సరాలు పాటు మద్యం షాపుల ఆదాయం మీద 40 వేల కోట్లు అప్పు తెచ్చి ప్రజల బౌష్యత్తుతో చలగాటం ఆడుతుందన్నారు.ఈ నాశిరకం మద్యం పోవాలంటే వైసీపీ ప్రభుత్వం పోయి టీడీపీ ప్రభుత్వం రావాలన్నారు.ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం,చాంద్ బాషా,ఉప సర్పంచ్ వేంపల్లి నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సరస్వతిపల్లె ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

### మృతదేహాలకు నివాళులు అర్పించిన టీటీడీ నేత సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి, మేజర్న్యూస్:** రామాపురం మండలం బండపల్లి ఐరిస్ గ్రాండ్ హెూటల్ సమీపంలో నిలబడి ఉన్న లారీని వెనుక వైపు నుంచి స్కూటర్ ఢీకొనిసరస్వతిపల్లె ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెంది రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతదేహాలను సోమవారం టీటీడీ పాలకమండలిమాజీసభ్యులు,రాయచోటినియోజకవర్గతెలుగుదేశం నాయ కులుసుగవాసిప్రసాద్బాబుచూసివారికుటుంబసభ్యులనుపరామర్శించి ఓదా ర్చారు.మృతిచెందిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఆటో నగర్లో స్వంత నిధులతో రోడ్డు నిర్మాణం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఆటో నగర్లో స్వంత నిధులతో రోడ్డు నిర్మాణ పనులు జరిపిస్తున్నామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆటో నగర్లో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఆటోనగర్ నందు రోడ్డు, కాల్వల నిర్మాణం విస్మరించారని, తనను కలవగా తాను గతంలోనే వారికి మాట ఇచ్చానని, కానీ అది కార్యరూపం దాల్చడంలో ఆలస్యమైందని వివరించారు. తానే స్వయంగా 2 కోట్ల రూపాయలు వెచ్చించి అధికారుల పర్యవేక్షణలో, కాంట్రాక్టర్ ఓబుళరెడ్డి నేతృత్వంలో రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్, కాంట్రాక్టర్ వరికూటి ఓబుళరెడ్డి, ఆటో నగర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీలో వుంటూ పార్టీకి ద్రోహం చేయడమేమిటి



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** పార్టీలో వుంటూ పార్టీకి ద్రోహం చేయడమేమిటని కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆటో నగర్లో ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి సర్పంచ్శివచంద్రారెడ్డిని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గెలిపించారని, ఎమ్మెల్యే కు ద్రోహం చేయడం తగదన్నారు. పార్టీలో వుండటం ఇష్టం లేకుంటే రాజీనామా చేసి బయటికి వెళ్లాలని సూచించారు. రాజ కీయాల్లో విభేదాలుంటే సరి దిద్దుకోవాలని తెలిపారు.

## నారాయణ విద్యాసంస్థల గుర్తింపులను వెంటనే రద్దు చేయాలి, కామాంధుడిని కఠినంగా శిక్షించాలి



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శిదార్లరాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ పట్నం నారాయణ విద్యాసంస్థల్లో దారుణం చోటు చేసుకుంది. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయుడే కీచక, కామాంధుడుగా మారి 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై లైంగికంగా దాడి చేసి గర్భం చేసిన దారుణం వెలుగులోకి వచ్చిన తరుణంలో నారాయణ విద్యాసంస్థల్లో పిఈటి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దుర్గాప్రసాద్ అనే కామాంధుడు ఈ దారుణం చేశాడు, తల్లితండ్రుల తరువాత అంతటి వారు ఉపాధ్యాయులు అలాంటి స్థానంలో ఉన్న ఇలాంటి మానవ మృగాలు ఉపాధ్యాయులు అనే పదానికి మచ్చ తెస్తున్నారు. కాబట్టి ఈ దుర్గాప్రసాద్ అనే మానవ మృగాన్ని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. వేరొకరు ఇలాంటి తప్పు చేయాలన్న భయపడే విధంగా ఇలాంటి మానవమృగాన్ని కఠినంగా శిక్షించాలని ,భారత కమ్యూనిస్టు పార్టీ తరపున సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం.

## పొదుపుతోఆర్థిక సాధికారత

### – జిల్లాలో నేటి నుంచి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

### – జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్




**అన్నమయ్య కలెక్టరేట్ మేజర్న్యూస్ :** ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకుని ఆర్థిక లాభాలను పొంద ఆర్థిక సాధికారత సాధించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు.సోమవారం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్బిఐ వారి "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2024" ప్రచార పోస్టర్లను జేసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిం చడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది 2024 ఫిబ్రవరి 26 నుంచి మార్చి ఒకటి వరకు జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ప్రతి బ్యాంకులో ఆర్థిక అక్షరాస్యత గురించి బ్యాంకుకు వచ్చే ప్రజలకు, లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. అలాగే డబ్బులను అనవసరంగా ఖర్చులు పెట్టకుండా పొదుపు చేయడం, అవసరానికి మాత్రమే ఖర్చు చేయడం, డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసు కోవడం, డిజిటల్ చెల్లింపుల సందర్భంగా మోస పోకుండా అప్రమత్తతతో వ్యవహరించడం తదితర అంశాలలో కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడం తోపాటు పోటీలు నిర్వహిస్తారు. వీటన్నిటిపై ప్రజలందరూ అవగాహన కల్పించుకుని ఆర్థిక సాధికారతను సాధించాలని జేసి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భాకరాపేట నాగుల కట్ట చెరువులకు పూర్తిగా ఫినిషింగ్ ఏర్పాటు చేయాలి

భాకరాపేట చెరువులో అక్రమంగా దిమ్మెల్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేసిన యాజమానిని పై కేసులు నమోదు చేయాలి.. దిమ్మల ఫ్యాక్టరీని తొలగించాలి

చెరువులను మోరీలను వాగులను కాపాడాలని ఇరిగేషన్ కార్యాలయం ముందు ధర్నా.. సిపిఎం ప్రజా సంఘాలు



**బద్వేల్ మేజర్ న్యూస్ :** భాకరాపేట నాగుల చెరువు అక్రమంగా ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అలాగే చెరువుల చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఇరిగేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగిందిఈ ధర్నాను ఉద్దేశించి ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కే శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్నిలు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో భూ కబ్జాదారులు చెరువులు వాగులు వంకలు మోరీలు ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అలాగే చెరువులను సైతం ఆక్రమించి సిమెంట్ దిమ్మెల ఫ్యాక్టరీ ఏర్పాటుచేసి చెరువులను సైతం ఆక్రమించుకు న్నారని వారిపైన ఇరిగేషన్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారులు ప్రశ్నించారు రోజురోజుకు భూ కబ్జాదారులు పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలు అలాగే కొండను సైతం ఆక్రమించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి వారి పైన ఇరిగేషన్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు వారిపైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులను మోరీలను వంకలను వాగులను కాపాడాలని చెరువులు చుట్టూ ఫినిషింగ్ వేయాలని వారు కోరారు లేనిపక్షంలో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షలు కూడా చేపడతామని వారు ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.ఇరిగేషన్ డి ఈ మాట్లాడుతూ... రెండు రోజుల్లో చెరువుల చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేసి దిమ్మెలు ఫ్యాక్టరీని సైతం ఎత్తివేసి చెరువులను ఆక్రమించిన వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమింప చేయడం జరిగింది .దిమ్మెలను తొలగించకపోతే చెరువు చుట్టూ ఫినిషింగ్ వేయకపోతే ప్రజా వాజ్యం కింద కోర్టులో కేసు వేయబోతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రజాసంఘాల నాయకులు మోక్షమ్మ అనంతమ్మ బాలమ్మ మస్తాన్ బి కైరున్ బి నాగమ్మ గంప సుబ్బరాయుడు డివైఎఫ్ఐ నాయకులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున ఓబుల్ రెడ్డి బాల గురవయ్య ఆంజనేయులు రమణారెడ్డి ప్రవీణ్ కుమార్ రఫీ ఇమ్మానేలు కెవిపిఎస్ నాయకులు రాయప్ప నరసింహ రాజగోపాల్ ప్రసాద్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

# నా ఎదుగుదల చూసి ఓర్వలేకనే నాపై ఆరోపణలు

జిల్లా సర్పంచ్‌ల సంఘము అధ్యక్షులు సర్పంచ్ కొనిరెడ్డి




**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** అసమ్మతి నేతల ప్రచారాలు ఊపొందుకున్న నేపథ్యంలో, టికెట్ ఆశిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు వర్గానికి చెందిన 4వ వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి తాజా వ్యాఖ్యలపై సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి స్పందిస్తూ, తన ఎదుగుదలను ఓర్వలేకనే దుష్ప్రచారాలు చేస్తున్నారని, గతంలో వరికూటి ఓబుల్ రెడ్డి ఏ పని చేశారో తమకు తెలుసునని అన్నారు. సత్తా ఉంటే కొత్తపల్లి పంచాయతీ వార్డులలో రాజీనామా చేసి గెలవాలన్న వరికూటి వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందిస్తూ, ప్రొద్దుటూరు మున్సిపల్ వార్డులలో వైసిపి కైవసం చేసుకున్న 40 స్థానాలలో రెండు వార్డులు మినహాయించి మిగతా స్థానాలలో కౌన్సిలర్లు రాజీనామా చేసి తిరిగి గెలవగల సత్తా ఉందా అని ప్రశ్నించారు? తాను ఏనాడు అభివృద్ధికి అడ్డుగా నిలవలేదని, తనను ఆర్థికంగా ఇబ్బంది పెట్టాలని ఎమ్మెల్యే రాచమల్లు తన వార్డు మెంబర్లను కొనుగోలు చేసినట్టు ఆరోపించారు. తన కుమారుడు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి 13వ వార్డు ఉప ఎన్నికలలో అభ్యర్థిగా తాను నిలబెట్టినప్పుడు, ఎమ్మెల్యే రాచమల్లు వర్గం కోట్ల రూపాయలు గుమ్మరించి అక్కడ గెలవాలని చూసిందని, అయినా ప్రజలు తమనే గెలిపించాలని గుర్తు చేశారు. తన సతీమణి వార్డు మెంబర్‌గా ఓడిపోయింది అని వ్యాఖ్యలు చేసిన వరికూటికి అసలు విషయం తెలియదని, నాడు రమణారెడ్డి వర్గం బలంగా ఉండటం చేతనే నమ్మకం గల వ్యక్తిగా తన సతీమణిని వార్డ్ మెంబర్ గా నిలబెట్టినట్లు గుర్తు చేశారు. ఇకపై తన గురించి మాట్లాడే ముందు ఆలోచించుకొని మాట్లాడాలని, లేనియెడల తాను పూర్తి ఆధారాలతో పాత్రికేయుల ముందుకు రావలసి ఉంటుందని హెచ్చరించారు.

# జగన్ రెడ్డి వైరస్‌ను తరిమికొట్టేందుకే టీడీపీ జనసేన ఒకటయ్యాయి

తెలుగుదేశంపార్టీ గెలుపుతో రాష్ట్రంలో మారనున్న రూపురేఖలు - వైసీపీ పాలనలో ఎస్సిలకు ద్రోహం చేసిన జగన్ రెడ్డి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాపీలేరు రాష్ట్రానికి పట్టిన జగన్ రెడ్డి వైరస్ ను తరిమికొట్టేందుకే తెలుగుదేశం,జనసేన ఒకటయ్యాయని,వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు విశ్రమించేదిలేదని,తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ఆయన పీలేరు పట్టణంలోని రత్నం స్కూల్, కొత్తపల్లి రోడ్డు, రాజీవ్‌నగర్‌కాలనీపలుప్రాంతాల్లోటీడీపీ-జనసేనకార్యకర్తలతో కలిసి బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో ఉన్న సంక్షేమపథకాలు వివరిస్తూ ఇంటింటా ప్రచారం కొనసాగించారు.అయన మాట్లాడుతూ తెలుగదేశం పాలనలో అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఎస్సిల పేద విద్యార్థులకు విదేశాల్లో గొప్ప చదువులు చదివించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, ఎస్సిలకు కార్పోరేషన్ల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి సహాయం అందించారని అన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్‌ద్వారా ఎస్సి విద్యార్థులకు కార్పోరేట్ విద్యను ఉచితంగా అందించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్యను రద్దుచేసి విదేశాల్లో గొప్ప చదువును విద్యార్థులకు దూరంచేశారని,బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ రద్దు చేసి కార్పోరేట్ విద్య ను కోల్పోయారని అన్నారు.ఎస్సి కార్పోరేషన్ల నిధులు నిర్వీర్యం చేస్తూ ఒక్క లోను కూడా ఇవ్వకుండా ఎస్సిలకు ఆర్థికంగా నష్టపరిచారని అన్నారు.వచ్చేఎన్నికల్లో రాష్ట్ర భవిషత్తును నిర్ణయించేది ప్రజాలేనని ప్రజలకు



విస్మరించేప్రభుత్వాలుఘోరంగాఓటమిపాలవడంఖాయమని,టీడీపీ-జనసేన కూటమితోరాష్ట్రరూపురేఖలుమారనున్నాయనిప్రజలనిర్ణయాన్నికట్టుబడి ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# చంద్రబాబుపై దాడి కనపడలేదా శంకరన్నా

మాజీ ఎంపీపీ నాగరత్న రెడ్డప్ప



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి టికెట్ ఇతరులకు కేటాయిస్తే చంద్రబాబు నాయుడును విమర్శించడం మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ కు తగదని మాజీ ఎంపీపీ నాగరత్న రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగళ్లు లో చంద్రబాబు నాయుడు తో పాటు జిల్లాస్థాయి టిడిపి నాయకుల పై వైకాపా మూకలు దాడి చేసి అక్రమ కేసులు బనాయిస్తే నీపై కేసులు ఎందుకు లేవని కనీసం ఖండన సైతం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నుండి నీవు మూడు నెలల వ్యవధిలో టిడిపి టికెట్ ఇచ్చి గెలిపించుకొని మరో మారు టికెట్ ఇవ్వడం చంద్రబాబు చేసిన నేరమా అని ప్రశ్నించారు. మీరు రాజకీయ రంగ ప్రవేశం చేసేటప్పుడు కలిచర్ల ప్రభాకర్ రెడ్డిని కాదని నీకు కాంగ్రెస్ టికెట్ రావడానికి పైరవీలు చేశారా! అలాంటిది నేడు చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడికి పాల్పడడం సమంజసం కాదని పార్టీపై నీకు అసమ్మతి ఉంటే వేరే పార్టీలో చేరొచ్చు లేదంటే స్వతంత్రంగా పోటీ చేయొచ్చు అంతేగాని ఇలాంటి చర్యలు చేయడం మాజీ ఎమ్మెల్యేగా మీకు తగదని ఆయన సూచించారు.

# 119 వ రోజు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పెద్ద శెట్టి పల్లి పంచాయతీ, నరసింహా పురం గ్రామంలో 119వ రోజు,సోమవారం సాయంత్రం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలను అందజేసిన టిడిపి ఇంఛార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి సర్పంచ్ మధుసూదన్ , టీడీపి ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిజ సంపదను దోచుకుంటున్న అక్రమార్కులు

పట్టించుకోని అధికారులు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** అక్రమంగా ఖనిజ సంపదను దోచుకుంటున్న అక్రమార్కులు పట్టించుకోని అధికారులు పట్టించుకోవడం లేదనిసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గుడం చెరువు ఒంటిమిదే పరిసర ప్రాంతాలలో పర్యటించారు వీటిలో భాగంగా సిపిఎం పార్టీ కార్యదర్శి ఏసుదాసు మాట్లాడుతూ గండికోటకు వెళ్లే దారిలో ఒంటిమిద్దే గ్రామానికి సమీపాన ఉన్న చెరువులో కొంతమంది అక్రమంగామట్టినిఎర్రమట్టి గ్రావెల్ను అలాగే సౌడు మట్టిని తరలిస్తున్నారు అక్రమార్కులురాత్రిపగలుతేడాలేకుండా ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా ఏదేచ్ఛగా ట్రాక్టర్లతో టిప్పర్లతో ఖనిజ సంపదను తరలిస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు అని అన్నారు అలాగే ఇంతకుమునుపే చాలాసార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదు అని అన్నారు ఇకనైనా అధికారులు మేలుకోవాలి అని అన్నారు ఎవరైతే అక్రమాలకు పాల్పడుతున్నారో వారి పైన సంబంధిత మైనింగ్ అధికారులు అలాగే ఆర్డిఓ ఎంఆర్ఓ గారు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలు చేపడతాం అని అన్నారు కార్యక్రమంలో దాసరి విజయ్. శ్రీమన్. ప్రసాద్ లు పాల్గొన్నారు



అక్రమ గ్రావెల్ తరలిస్తున్న ప్రాంతాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

## అసంపూర్తి రోడ్లతో వాహనదారులు ఇక్కట్లు

### -రోడ్లను వెంటనే పూర్తి చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డిమాండ్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా, నాలుగు లైన్ల రహదారి నిర్మాణం జరుగుతున్నప్పటికీ మధ్య మధ్యలో రోడ్లు అసంపూర్తిగా ఉండటం వల్ల,ఆ రోడ్లను వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ డిమాండ్ చేశారు. పట్టణంలో గత రెండు సంవత్సరాల నుంచి, ప్రధాన రహదారిలో రోడ్లు వేస్తూ! మధ్య మధ్యలో వదిలేసిన రోడ్లు అసంపూర్తిగా ఉండడంవల్ల పాదచారులు, వాహనదారులు మరియు ద్విచక్ర వాహనాలు చాలా ఇబ్బందులకు గురై, తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని రోడ్లు, భవనాల శాఖ అధికారులు కనీసం అసంపూర్తిగా ఉన్న ప్రాంతాల్లో మట్టితోనైనా పూడ్చకుండా చోద్యం చూస్తున్నారు అని ఆయన దుయ్యబట్టారు. ఎక్కడైతే రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయో ! అక్కడ మరమ్మత్తులు చేసి వెంటనే రోడ్లను పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు.



## నిరుద్యోగ యువతకు లెదర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తా... లిడ్ క్యాప్ చైర్మన్ రాజశేఖర్

**బద్వేల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మెన్ కాకుమాను రాజశేఖర్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని చర్మకార సంఘాలను సందర్శించారు. బద్వేలుమండలం చెన్నంపల్లె రెవెన్యూ పొలం సర్వే నెం :1580/బి లోనీ 3-64సెంట్లు లిడ్ క్యాప్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం, బాబు జగజీవన్ రామ్ విగ్రహం కు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాలవేసి చర్మకారులు, నాయకులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అందరూ కలిసి ర్యాలీగా ఎన్జీవో హెూం సమావేశ మందిరానికి చేరుకున్నారు. ఉదయం 11-00గం లకు హెూమ్ లో చర్మకారుల మీటింగ్ లో లిడ్ క్యాప్ చైర్మెన్ కాకుమాను రాజశేకర్ మాట్లాడుతూ సర్వే నెం 1580/ బి 3-64సెంట్ల కు చుట్టూ ప్రహరీగోడ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే నిరుద్యోగ యువతకు లెదర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, చర్మకారులకు,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, అందులో భాగంగా బద్వేలు నియోజకవర్గం లోని మాదిగ నిరుద్యోగ యువతకు , స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నామని మొదటి విడత కార్యక్రమం కింద100 నుంచి 150 మంది యువతకు ఉచిత శిక్షణ సర్టిఫికెట్ తోపాటు ఉద్యోగ అవకాశం కల్పించడం,లేదాస్వయంఉపాధిఅవకాశాలకుబ్యాంకురుణాలకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు,సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పతకాలు అద్భుతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి, కృష్ణమూర్తి, వైసిపి నాయకులు గొడుగునూరు ప్రతాప్. బాస్ స్వచ్ఛంద సంస్థ ఓద్దేపోగు యోహాన్ కె. ఓబయ్య,ఎం. పిచ్చయ్య జి. సుధాకర్, కె. బాలయ్య, సి. ఓబయ్య, జి. పుల్లయ్య, ఆర్. ఓబయ్య జి. శ్రీను, బద్వేల్‌మండలంవైసీపీ ఎస్సీ సెల్ నాయకులు పి. మల్లికార్జున, జి. జయరాజ్, సంఘ సేవకులు పిడతల. రవికుమార్, ఎస్ దేవదాస్. పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా ముద్దల దేవర్లు...

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్ :** పెద్దమండ్యం మండలంలోని కోటకాడపల్లిలో వెలసిన ఎలకమాణమ్మ అమ్మవారి ఆలయంలో ముద్దల దేవర్లు గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఆది వారం సాయంత్రం గ్రామంలో మహిళలు కలసి సామూహికంగా దీలు, బోనాలు ఊరేగింపు తీయనుకోని వెళ్లి అమ్మవారికి నైవేద్యలు సమర్పిం చారు. సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. చుట్టు పక్కల గ్రామాల నుండి అశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు

## క్యాన్సర్ బాధితుల కోసం హెయిర్ డోనేషన్ చేసిన గాయత్రి

### - ఇప్పటికి 42 మంది కేశాలు దానం




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం ముఖ్య కేంద్రంగా రక్తదానం,ఫుడ్ బ్యాంక్,ప్యాడ్ బ్యాంక్ సేవలతోపాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్‌మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్యక్రమానికి మహిళలు,చిన్నారులు స్వచ్ఛందంగా తమ కేశాలను దానం చేసి గొప్ప మనస్సును చాటుకుంటున్నారు.మదనపల్లె కు చెందిన కృష్ణ ధర్మపత్నీ గాయత్రి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచారు.గాయత్రికి ప్రశంసా పత్రంతోపాటు పూలమొక్క బహుకరించి అభినందించిన హెల్పింగ్ మైండ్స్ బృందం.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితులు కోసం ఇప్పటికి 42 మంది కేశాలు దానం చేశారని,రాష్ట్ర వ్యాప్తంగా క్యాన్సర్ బాధితులకు విగ్గులు తమ సంస్థ ఉచితంగానే అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు పవన్,కిరణ్ పాల్గొన్నారు.

## మహిళలను చైతన్య పరచడం కోసమే

### ఎస్ కే ఆర్, ప్రభుత్వ మహిళా కళాశాలలో వర్క్ షాప్..



**కడప మేజర్‌న్యూస్ :** మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని మహిళలను చైతన్య పరచడం కోసమే నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష పేర్కొన్నారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సాధికారత ప్రాధాన్యతను వివరించరు, పురుషులతో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాలలో కీలక పాత్ర పోషిస్తేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు, ఉర్దూ విభాగాధిపతి డాక్టర్ షాజీయ బేగం మాట్లాడుతూ మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాల న్నారు, అన్ని విషయాలలో సమానంగా ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రావెల్ మానియా హెచ్ఆర్ అనుహ్య మాట్లాడుతూ వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగస్తులు ఏ విధంగా ఆయా కార్యాల యాలలోని అధికారులతో , అనాధికారులతో వ్యవహరించాలో, ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు ఎలా పరిష్కరించుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో తెలియజేశారు, డాక్టర్ గురు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఉన్న అనేక మంది గొప్ప మహిళా మణులు సాధించిన వివిధ విజయాల గురించి తెలియజేసి గొప్ప వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని విద్యార్థులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..




## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు నిస్సార్ అహ్మద్ బాసట

### - రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేత

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆదివారం రాత్రి బార్లపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడగా,మరో ముగ్గురు తీవ్రంగా గాయ పడిన సంగతి విదితమే.విషయం తెలిసిన వెంటనే మదనపల్లె వైఎస్ఆర్సిపి ఇంచార్జి నిస్సార్ అహ్మద్ ఆపార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి వద్దకుచేరుకుని శోకసముద్రంలో మునిగిపోయిన బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ ప్రమాదం అత్యంత బాధాకరమని,ఐదుగురు మృతి చెందడం తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు.అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలను అందించాలని వైద్యులను కోరామన్నారు.ఈ ప్రమాదంఎన్నోకుటుంబాలలో విషాదం నింపిందన్నారు.బాధిత కుటుంబాలకు అన్నివిధాలాఅండగాఉంటానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి,కౌన్సిలర్ బి.ఎ.ఖాజా తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు,పార్టీ అధిష్టానంపై విమర్శలు చేయొద్దు

### - అనుచరులకు టిడిపి నేత కొండా నరేంద్ర విజ్ఞప్తి

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజక వర్గంలోని తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు అధైర్యపడొద్దని ఇంకా సమయం మించిపోలేదని అధిష్టానం అభ్యర్థి ఎంపికలో ఇంకా పునరాలోచనలో ఉందని నియో జకవర్గంలోని ఆరు మండలాల టిడిపి,జనసేన నాయకులు,అభిమానులకు తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త కొండా నరేంద్ర సూచించారు.సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత దశాబ్ద కాలంపైగా తెలుగుదేశం పార్టీలో చేరి సామాజిక కార్యక్రమాలు,రైతు సంక్షేమ కార్యక్రమాలతో ఎంతో సేవ చేస్తున్నానని అధిష్టానం నేను చేసిన సేవను గుర్తిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.తెలుగు దేశం,జనసేనపార్టీలలోనిష్పక్షపాతంగా ప్రజా సేవకు కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తి ంపు లభిస్తుందని,అలాంటిది అధిష్టానంపై ఎలా ంటి అనాలోచిత చర్యలు,ధిక్కార స్వరాలు చేయడం సమంజసం కాదని తన అభిమానులకు సమన్వ యం పాటించాలన్నారు.తెలుగుదేశం జనసేన పార్టీల అధినేతలు నా అభ్యర్థిత్వంపై పునరాలోచి స్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. అంతవరకు పార్టీల నాయకులు అభిమానులు సమన్వయం పాటించి మనచిత్తశుద్ధినినిరూపించుకోవడానికి సహకరిం చాలని ఓ ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా కొండా నరేంద్రకు మద్దతుగా నియోజకవర్గంలోని ఆరుమండలాల నుండి తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున కొండానరేంద్రకుసంఘీభావం తెలిపి తంబళ్ల పల్లెలో మీ నాయకత్వమే కావాలని సోమవారం ఉదయం నుండి ఫోన్లు ద్వారా ప్రత్యక్షంగా కలిసి మద్దతు ప్రకటించడం విశేషం.



# పార్టీకి మంచి సేవలు అందించా...ఎస్సీ వర్గానికి తగిన న్యాయం జరగలేదు



## వైకాపాకు రాజీనామా చేసిన మాజీ జెడ్పిటిసి భాస్కర్

**రాజుపాళెంమేజర్ న్యూస్:** ఎన్నో ఏళ్లుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి కి విధేయుడుగా ఉంటూ పార్టీకి మంచి సేవలు అందించానని వైకాపాలో తగిన ప్రాధాన్యత లేకపోవడంతో తాను పార్టీకి రాజీనామా చేస్తున్నానని మాజీ జెడ్పిటిసి సభ్యుడు రామనాథుల భాస్కర్ తెలిపారు. సోమవారం వెల్లాలలోని ఆయన స్వగృహంలో ఆయన సతీమణి పగిడాల ఎంపిటిసి సభ్యురాలు ప్రభావతితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు ఈ సందర్భంగా విలేకరులతో భాస్కర్ మాట్లాడుతూ తాను పార్టీకి రాజీనామా చేయడం బాధగా ఉన్నప్పటికీ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎస్సీ వర్గాలకు సముచిత స్థానం ఇవ్వడం లేదన్నారు ఎక్కువ ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నామినేట్ పదవులు కూడా అందించలేదు అన్నారు. మండల స్థాయి పదవుల్లో ఎస్సీ రిజర్వేషన్లు అమల్లో ఉన్న వాటిలో కూడా సముచిత స్థానం దక్కలేదన్నారు. పార్టీకి సేవలు అందించిన వారికి గుర్తింపు లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడతో ముందుకు వెళ్తున్నారన్నారు. స్థానికంగా ఉన్న వైకాపా ప్రజాప్రతినిధులు అంటే ఆయనకు లెక్క లేదన్నారు. ఈయనకు పది ఏళ్లుగా పట్టం కట్టిందే కాకుండా ఆయన అన్న కుమారుని కూడా ఈ ఎన్నికల్లో కాకుండా మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయించాలని చెప్పడం సమంజసంగా లేదన్నారు.రెడ్డి సామాజిక వర్గంలో పెదకంటి,మొటాటి తదితర వర్గాలు ఉన్నాయన్నారువారంతాస్థానికఎమ్మెల్యేను చీదరించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజలు కూడా నమ్మే పరిస్థితిలో లేరన్నారు తనలాంటి వారికి పార్టీలోప్రాధాన్యత ఇవ్వకపోవడంతోనే మనస్థాపం చెంది పార్టీకి రాజీనామా చేసినట్లు వివరించారు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అమృత్ భారత్ స్టేషన్ స్కీంలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి, అశ్విని వైష్ణవ్ సమక్షంలో సోమవారం దేశవ్యాప్తంగా 554 రైల్వే స్టేషన్ల, రీ మోడలింగ్, 1500 ల రోడ్డు ఓవర్ బ్రిడ్జెస్, అండర్ పాసులను ప్రధాని నరేంద్ర మోడీ విర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ నందు పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి జయలక్ష్మి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కుమారి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శివ కళ్యాణి, ప్రధాన కార్యదర్శి చలపతిరావు, మీడియా ఇంచార్జ్ నరేష్ కుమార్, ఎస్టీ మోర్చా టౌన్ అధ్యక్షులు రాగల రమణయ్య, బీజేపీ సీనియర్ నాయకులు పాతకోట రాఘవేంద్రారెడ్డి, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు హరిప్రసాద్,జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ ప్రకాష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల

## విద్యార్థి పార్లమెంట్‌లో ప్రసంగించే అవకాశం - సానియాను అభినందించిన ప్రిన్సిపాల్




**కడప మేజర్‌న్యూస్ :** భారత పార్లమెంట్ భవనంలో ప్రసంగించే అరుదైన సువర్ణ అవకాశం విద్యార్థిని సయ్యద్ సానియా దక్కిందని కడప నగరంలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాషా ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సంగతాన్ అంధ్ర ప్రదేశ్ వారు వర్చువల్ మోడ్‌లో నిర్వహించిన జాతీయ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్-2024 అనే కార్యక్రమంలో జిల్లా స్థాయి నుంచి గెలుపొంది రాష్ట్ర స్థాయి కు, రాష్ట్ర నుంచి గెలుపొంది జాతీయ స్థాయికి వెళ్లడం జరిగిందన్నారు, అలాగే ఆంధ్ర ప్రదేశ్ నుంచి వెళ్లి పార్లమెంట్ భవనంలో ప్రసంగిస్తుందని అయన తెలిపారు. సానియా చదువుకుంటూ మంచి వ్యక్తగా రాణించటం ఆనందదాయకమని తద్వారా కుటుంబ సభ్యులకు, మన జిల్లా కు, రాష్ట్రముకు పేరు ప్రతిష్టలు సంపాదించిదని ఇలాంటి వారిని మన జిల్లా యువత స్ఫూర్తి గా తీసుకొని మరెన్నో శిఖరాలు అధిష్టించాలని అయన పేర్కొన్నారు, సయ్యద్ సానియాను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు నెహ్రూ యువ కేంద్ర అధికారి మణికంఠ అభినందించారు..

# వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరికలు

## తెలుగుదేశం పార్టీలో చేరిన,సర్పంచ్ ఎంపీటీసీ సభ్యుడు



**అన్నమయ్య మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో సోమవారం రాయచోటి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబేపల్లి మండల నాయకులు ఆధ్వర్యంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు .1,అడవి కంపల్లి ఎంపీటీసీ సభ్యుడు రామరాజు.2, దుద్యాల సర్పంచ్ ఎద్దుల లక్ష్మీదేవి. నీ రాంప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు, దుద్యాల రవీందర్ రెడ్డి ,విష్ణువర్ధన్ ,పిఎన్ కాలనీ మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి ,శివ కుమార్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యుడు , కాటమయ్య మాజీ సర్పంచ్ మోటు కట్ల ,భోజనపు బలరాం మాజీ ఎంపీటీసీ గునుకుంట్ల, సిద్ధారెడ్డి మాజీ సర్పంచ్ గునుకుంట్ల, మాజీ సర్పంచ్ ప్రభాకర్ నాయుడు, వీటితోపాటు సుబ్బరాజు ,ఆవులు సుబ్బయ్య ,సుబ్బారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పార్టీ మండల నాయకుడు లు పాల్గొన్నారు



# మంచూరు సూర్యనారాయణరెడ్డి ఆర్థిక సహాయంతో నూతన రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన



**అట్లూరు , మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం లోని కుంభగిరి గ్రామపంచాయతి , పరిధిలోని ఎస్ వెంకటాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద దళిత కాలని ఈ కాలనిలో సోమవారం మలినేని పట్నం గ్రామం లో అట్లూరు మండలం వేమలూరు గ్రామానికి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆర్థిక సహాయంతో నూతన రామాలయం నిర్మాణానికి అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కడప,అన్నమయ్య జిల్లాల ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ హనుమంతు వెంకటసుబ్బయ్య , అట్లూరు మండల ఎంపీపీ పొత్తపి రమాదేవి లు పాల్గొని భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు అర్చకులచే ప్రత్యేక పూజలు , హోమం నిర్వహించి ప్రతి ఇంటి నుండి మహిళలు పసుపు,కుంకుమ ,కొబ్బరికాయ మంగళ హారతులు తీసుకువచ్చి ఘనంగా నూతన రామాలయ నిర్మాణంలో పాల్గొన్నారు అర్చకుల , వేదమంత్రాలతో తొలి కొబ్బరికాయ ఎస్సీ కార్పొరేషన్ కడప అన్నమయ్య జిల్లాల ఈడి డాక్టర్ హనుమంతు వెంకటసుబ్బయ్య, అట్లూరు మండల అధ్యక్షురాలు పొత్తపి. రమాదేవి లు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న వీరికి గ్రామస్తులు పూల మాలలు, శాలువాలుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, రెండ్లరఘురాం రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, బోవిల్లనర్సారెడ్డి, గంపల మునెయ్య, గోపాలయ్య , చెండువాయి రాము, మల్లెంకొండయ్య, పొత్తపి.నరసింహ, పెంచలయ్య , వేణు, తిరుపయ్య, పప్పయ్య, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ఢీకొని గాయాలపై చికిత్స పొందుతూ మహిళ మృతి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలం కేశపురం గ్రామం ముండ్ల వారి కోట లో నివాసం ఉన్న నక్కల నారాయణమ్మ 75 సంవత్సరాలు అను ఆమె 24.3.2024 వ తేదీ రాత్రి 9.00 గంటల సమయంలో పల్లెలోని రాముల వారి గుడి వద్ద నడుచుకుంటూ వెళుతుండగా చిన్నమండెంకు చెందిన వసంత రెడ్డి ఆటోను అతివేగంగా అజాగ్రత్తగా నడిపడం వలన నారాయణమ్మకు తలకు రక్తాగాయం రెండు కాళ్లు విరిగి ఆయచోటి గవర్నమెంట్ హాస్పటల్ నందు చికిత్స చేయించుకొని 25.2.2024 వ తేదీ ఉదయం 5.00 గంటలకు గయాలనుండి కోలుకోలేక చనిపోయిందని ఆమె మనవరాలు సుజాత ఇచ్చిన ఫిర్యదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిన్నమండెం ఎస్ఐ తెలిపారు

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండలం సీ గొల్లపల్లి పంచాయతీ కొలింకాడపల్లి యూ పి స్కూల్ సమీపంలో సోమవారం సాయంత్రం పెద్దమండ్యం నుండి రాయచోటికి దోసకాయలు లోడ్ తీసుకొని వెళ్తున్న ఇచర్ వాహనాన్ని చిన్నమండ్యం నుండి కలిచెర్ల కు ద్విచక్ర వాహనంలో ముగ్గురూ వస్తుండగా ద్విచక్ర వాహనముకు ఇచర్ తగలడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న పర్వీన సంఘటన స్థలంలో మృతి చెందినది. మరో ఇద్దరు గాయపడ్డారు. గాయపడ్డ వారిని 108 వాహనంలో రాయఛోటి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు శవాన్ని పంచనామా కోసము మదనపల్లె ప్రభుత్వం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కేసును పెద్దమండ్యం పోలీసులు తెలిపారు.